




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 231, పేజీలు - 09

ఆదివారం, నవంబర్ 26, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati









## బ్లాక్ మెయిలింగ్ క్యాంపెయినింగ్ స్ట్రాటజీ వర్కౌట్ అవుతుందా.?

**- పార్టీలు ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్‌కు దిగుతున్నాయా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల ప్రచార గడువు దగ్గరపడటంతో రాజకీయ పార్టీలు తమ అస్త్రశస్త్రాలన్నీ బయటకు తీస్తున్నాయి. చావో రేవో అన్న చందంగా ఎన్నికల రణరంగంలో తమ అస్త్రాలన్నీ ప్రత్యర్థి పార్టీ మీదకు ప్రయోగిస్తున్నాయి. ఈ పొలిటికల్ వార్ లో కీలమైన ఓటర్ ను ప్రభావితం చేసే ఏ యాంగిల్ ను రాజకీయ పార్టీలు వదలడం లేదు. తమకు ఓటు వేస్తే మీ ప్రాంతం స్వర్గమయం అవుతుందని, మీ జీవితాలు మారిపోతాయని, మీ సర్వ సమస్యల నివారిణి మా పార్టీ గెలుపే అని ఊదరగొడుతున్న పార్టీలు ఇప్పుడు తమ ప్రచార శైలిని మార్చాయి. ఫస్ట్ ఫెజ్ గా మ్యానిఫెస్టోలతో ప్రచారం ప్రారంభించాయి. ప్రచార తీవ్రత కొంత పెరగగానే సెకండ్ ఫెజ్ గా ఒక పార్టీపై మరో పార్టీ దుమ్మెత్తు పోసుకున్నాయి. ప్రచారం తారా స్థాయికి చేరడంతో థర్డ్ ఫెజ్ గా ఇప్పుడు తమ ప్రచారంలో బ్లాక్ మెయిలింగ్ క్యాంపెయినింగ్ ను

6లో ▶



## ముగిసిన రాజస్థాన్ ఎన్నికల పోలింగ్

**జైపూర్ (ప్రశ్న న్యూస్)** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 200 నియోజకవర్గాలకు గాను 199 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. రాజస్థాన్ లో సాయంత్రం 5 గంటల నాటికి రాష్ట్రంలో 68.24 ఓటింగ్ శాతం నమోదైంది. పోలింగ్, మాక్ పోల్ సమయంలో ఈవీఎంలలో చాలా తక్కువ సమస్యలు వచ్చాయని రాజస్థాన్ ఎన్నికల ప్రధాన అధికారి ప్రవీణ్ గుప్తా తెలిపారు. బుండిలోని హిందోలి నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. 4-5 బూత్‌లలో సాయంత్రం 6 గంటల తర్వాత పొడిగించాల్సి వచ్చింది. ఫతేపూర్ షెఖావతి వద్ద రెండు వర్గల మధ్య జరిగిన ఘర్షణ జరిగింది. "ఒక వీధిలో రెండు గ్రూపుల మధ్య రాళ్ల దాడి జరిగినట్లు మాకు సమాచారం అందింది. మొబైల్ పార్టీ, ఎస్హెచ్ఓ, సిఓ, పోలీసులు ఇక్కడికి చేరుకుని పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకున్నారు. ఓటింగ్‌కు ఎలాంటి ఆటంకం కలగలేదు. 6 నుంచి 7 మందిని అదుపులోకి తీసుకున్నాం " అని ఎస్పీ పారిస్ దేశ్‌ముఖ్ చెప్పారు. అత్యధిక పోలింగ్ జైసల్మేర్ జిల్లాలో (76.57%), ధోల్‌పూర్ (74.11%), ఝుల్వార్ (73.37%), ప్రతాప్‌గఢ్ (73.36%), మరియు బరన్ (73.12%) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పాలి (60.71%), సిరోహి (63.62%), జలోర్ (64.10%), జోధ్‌పూర్ (64.32%), ఉదయపూర్ (64.98%)లో అత్యల్ప పోలింగ్ నమోదైంది. అల్వార్‌లోని తిజారాలో అత్యధికంగా 80.85%, అత్యల్పంగా పాలిలోని సుమేర్‌పూర్‌లో 57.81% నమోదైంది.

6లో ▶

## 2.0 జగనన్న ఆరోగ్య సురక్ష

**- డిసెంబర్ 1 నుంచి ఇంటింటికీ ఆరోగ్య శ్రీ ప్రచారం**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కూడా ఒకటి. సీఎం జగన్ తండ్రి వైఎస్సార్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పలు మార్పులు చేసి విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో దీన్ని మరింతగా లబ్దిదారుల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఆరోగ్య శ్రీ పథకంపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని వైసీపీ సర్కార్ నిర్ణయించింది.

6లో ▶

## ప్రజల్లోకి నారా లోకేష్, భువనేశ్వరి

**- చంద్రబాబు ఎప్పటి నుంచి అంటే.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర మళ్ళీ మొదలు కాబోతుంది. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అవ్వడంతో పాదయాత్రను నిలిపివేసిన లోకేశ్ తిరిగి నవంబర్ 27న ప్రారంభించనున్నారు. ఈ మేరకు టీడీపీ పార్టీ రూట్ మ్యాప్ విడుదల చేసింది. యువగళం యాత్ర ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని రాజోలు మండలం పొదలాడ నుంచి ప్రారంభం కానుంది. చంద్రబాబును అరెస్టు రోజే లోకేశ్ తన యాత్రను పొదలాడలో నిలిపివేశారు. దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి పాదయాత్ర ప్రారంభించనున్నారు. తూర్పు గోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో లోకేశ్ పాదయాత్ర ముగియనుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లోని మూడు జిల్లాల్ని కలిపేలా పాదయాత్ర రూట్ మ్యాప్ ఖరారు చేశారు. ఇప్పటి వరకు నారా లోకేశ్ 208 రోజులపాటు..2,852 కిలోమీటర్లకు పైగా నడిచారు. అంతేకాదు 84 నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ పాదయాత్ర కొనసాగింది. 400 రోజుల్లో 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని లోకేశ్ భావించారు. ఈ పాదయాత్రను శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు చేయాలని

6లో ▶

## ప్రజల తెలంగాణ కోసం కాంగ్రెస్‌కు ఓటు

**- ఆదిలాబాద్‌లో రాహుల్ పిలుపు**




**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని, దొరల రాజ్యం పోయి ప్రజల తెలంగాణ వస్తేనే బతుకులు బాగుపతాయని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నరేంద్ర మోడీ నేస్తాలు కేసీఆర్, ఓవైసీ అంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్‌లో పర్యటించారు. జిల్లా కేంద్రంలోని ఇందిర ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా విజయభేరి సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. తెలంగాణలో దొరల పాలన కొనసాగుతోందని తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలిస్తున్నారన్నారు. ప్రజలు కన్న కలలు, అమరుల ఆశయాలు నెరవేరట్లేదన్నారు. వందలాది మంది ఆత్మ బలిదానాలతో తెలంగాణా ఏర్పడిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిందన్నారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో అప్పుల కుప్పగా మారిందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు కేవలం హామీలు మాత్రమే కావని.. ప్రభుత్వం ఏర్పాడ్డాక తొలి మంత్రిమండలి సమావేశంలోనే చట్టాలుగా మారుస్తామని తెలిపారు.
మహిళలకు, రైతులకు ప్రాధాన్యత అధిక ప్రాధాన్యత ఇస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ముఖ్యంగా మహిళలు లేకుండా సమాజాన్ని ఊహించలేమన్నారు. ఇవాళ 1200గా ఉన్న గ్యాస్ సిలెండర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 500లకే సరఫరా చేస్తామన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితమన్నారు. వివాహమైన మహిళలకు నెలకు 2500లు

6లో ▶

## బీఆర్ఎస్ ముక్త్ తెలంగాణ లక్ష్యం

**- బీసీని సీఎంను చేసి తీరుతామన్న మోదీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కామారెడ్డిలో బహిరంగసభలో ప్రసంగించారు. తొమ్మిదేళ్ల వారి పాలనపై ప్రజలు విసిగిపోయారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ నుంచి విముక్తి కోరుతున్నారని ప్రకటించారు. ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మా విధానాలు ఉన్నాయని మోదీ ప్రకటించారు.

### తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. తెలంగాణ రైతుల కష్టాలు బీఆర్ఎస్‌కు పట్టడం లేదు. నీటి ప్రాజెక్టులు అవినీతితో నిండిపోయాయి. రైతుల సంక్షేమం కోసమే బీజేపీ ప్రాధాన్యతనిస్తుంది. ప్రాజెక్టుల నిర్మాణం బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారింది. తెలంగాణ రైతుల కోసం బాయిల్డ్ రైస్ కొనుగోలు చేయాలని నిర్ణయించాం. తెలంగాణ అభివృద్ధికి ఖర్చు కావాల్సిన డబ్బులు బీఆర్ఎస్ నేతల జేబుల్లోకి వెళు _న్నాయి. రైతులకు అదనంగా ఆదాయం

6లో ▶

## కేసీఆర్‌కు ఈసీ హెచ్చరిక నోటీసులు

**- రెచ్చగొట్టే ప్రసంగాలు వద్దంటూ లేఖ**

**- స్టార్ క్యాంపెయినర్‌గా ఇది సరికాదని హితవు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరిక నోటీసులు జారీ చేసింది. రెచ్చగొట్టే ప్రసంగాలపై అభ్యంతరం తెలిపిన ఈసీ నోటీసులిచ్చింది. బాధ్యతాయుతమైన పదవి, పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా కొనసాగుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నోటీసుల్లో పేర్కొంది. ఎన్నికల ప్రచారంలో ప్రజలను రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఇలాంటి ప్రసంగాలు ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. దుబ్బాక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల రోజుల క్రితం బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ దాడి విషయం బాన్సువాడకు వెళ్లాక తెలుసుకున్న కేసీఆర్ బాన్సువాడ సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ దాడి వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని తీవ్ర పదజాలంతో ఆ పార్టీ నేతలను దూషించారు. దీంతో కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ ఈసీకి ఫిర్యాదు చేశారు. తాజాగా వెంకట్ కంప్లైంట్‌పై ఈసీ స్పందిస్తూ కేసీఆర్‌కు హెచ్చరిక నోటీసులు జారీ చేసింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తుల పార్టీ అనుమతులు రద్దు చేసే అధికారం

6లో ▶

## రాహుల్ కు కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు

**- జవాబు చెప్పే దమ్ముందా అంటూ సవాల్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. యువతను మభ్యపెట్టి నాలుగు ఓట్లు వేయించుకునే నాటకం తప్ప చిత్తశుద్ధి ఏమైనా కనిపిస్తుందా.? దమ్ముంటే తాను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. దేశంలో గత పదేండ్లలో తెలంగాణ కంటే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రం ఏదైనా ఉందా.? తొమ్మిదిన్నర ఏండ్లలో 2లక్షల 2వేల 735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి.. ఒక లక్షా 60వేల083 నియామకాలను పూర్తిచేసింది మా ప్రభుత్వం ఈ లెక్కతప్పని నిరూపించగలవా.? అని రాహుల్ గాంధీకి మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. 'మీరు అధికారం వెలగబెట్టిన పదేండ్ల కాలంలో(2004-14) తెలంగాణలో భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని? కేవలం 10వేల 116

6లో ▶

## చివరి దశకు చేరిన పోరులో గెలుపెవరిది.?

- హెూరాహెూరిగా ఎన్నికల పోరు
- హ్యాట్రిక్ లక్ష్యంగా కేసీఆర్, కేసీఆర్ ను గద్దెదింపడమే పనిగా కాంగ్రెస్ బీజేపిల వ్యూహాలు
- బీఆర్ఎస్ గద్దె దిగడం ఖాయమేనా- కాంగ్రెస్ కు కలిసోస్తుందా
- అభివృద్ధి పనులు గేలిపిస్తాయనుకున్న బీఆర్ఎస్
- ప్రజల మూడ్‌కు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడంలో బీఆర్ఎస్ వెనక బడిందా
- క్షేత్ర స్థాయిలో ఏం చజరుగుతుంది.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోరు సాగుతోంది. క్షణక్షణానికి ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ పెరుగిపోతుంది.

6లో ▶

# పైలట్ రోహిత్ రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు

**- రూ.20 లక్షల నగదు స్వాధీనం, పాతబస్తీలోనూ తనిఖీలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దగ్గర పడుతున్న వేళ ఐటీ అధికారుల దాడులు కలకలం రేపుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఐటీ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. వికారాబాద్ జిల్లా తాండూరులోని రోహిత్ రెడ్డి నివాసంలో తనిఖీలు చేస్తున్నారు. ఆయన ఇంట్లో రూ.20 లక్షల నగదు, పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఎమ్మెల్యే అనుచరుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

### పాతబస్తీలోనూ వ్యాపారుల ఇళ్లల్లో

మరోవైపు, హైదరాబాద్ పాతబస్తీలోని పలు వ్యాపారుల ఇళ్లల్లో సైతం ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. కింగ్స్ ప్యాలెస్ యజమానుల ఇళ్లతో పాటు, కోహినూర్ గ్రూప్స్ ఎండీ మజీద్ ఖాన్ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. కోహినూర్, కింగ్స్ గ్రూపుల పేరుతో హోటళ్లలో ఫంక్షన్లు నిర్వహిస్తున్న ఈ వ్యాపారవేత్తలు ఓ రాజకీయ పార్టీకి భారీగా డబ్బు సమకూరుస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఈ దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ తో పాటు శాస్త్రిపురంలోనూ సోదాలు కొనసాగుతున్నాయి.

### వరుస దాడులు

కాగా, ఇటీవల పొలిటికల్ లీడర్స్ టార్గెట్ గా ఐటీ, ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తొలుత కాంగ్రెస్ నేతలు పారిజాత నర్సింహారెడ్డితో మొదలైన దాడులు కేఎల్ఆర్, తర్వాత మంత్రి సబిత అనుచరులు, జానారెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి ఇళ్లల్లోనూ కొనసాగాయి.

రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నేతలు గడ్డం వినోద్, వివేక్ ఇళు కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహించారు. ఈ దాడులపై ఆయా పార్టీల నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ తమను ఇబ్బంది పెట్టేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# ప్రచారంలో వ్యూహం మార్చిన కేటీఆర్

**- వివిధ వర్గాలతో ముఖాముఖీలకు ప్రాధాన్యం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేటీఆర్ ప్రచార శైలి మారిపోయింది. కేసీఆర్, హరీష్ రావు బహిరంగసభలకు ప్రాధాన్యం ఇస్తూండగా కేటీఆర్ మాత్రం

వివిధ వర్గాలతో ముఖాముఖి సమావేశం అయ్యేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వంపై అసంతృప్తి ఉందని భావిస్తున్న వివిధ వర్గాల్లో ఉన్న అనుమానాలను నివృతి చేసేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు.

### నిరుద్యోగులతో చర్చ నుంచి మెట్రో రైల్ ప్రయాణం వరకూ !

కేటీఆర్ మెట్రోరైల్‌లో రాయదుర్గం నుంచి బేగంపేట వరకూ ప్రయాణించటం ద్వారా ప్రయాణీకులతో ముచ్చటించారు. ఐటీ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు, యువతీ యువకులతో ఆయన మాటా మంతీ జరిపారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో ఆటో యూనియన్ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం వివిధ పత్రికాధిపతులు, సంపాదకులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. ప్రస్తుత ఎన్నికలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సూచనలు, సలహాలను స్వీకరించారు. క్రెడాయ్ ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో రియల్ ఎస్టేటర్లతో ఆయన భేటీ అయ్యారు. అంతకు ముందు నిరుద్యోగులతో టీ హబ్ లో చర్చలు జరిపారు. ఇలాంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. పాతబస్తీలో హోటల్ కు వెళ్లారు. ఇలా కేటీఆర్ ప్రచారంలో కొత్త ఒరవడి సృష్టించటం గులాబీ శ్రేణుల్లో జోష్ నింపుతోంది.

### ఏ వర్గంలో అసంతృప్తి ఉందని భావిస్తున్నారో

### వారితో ప్రత్యేక భేటీలు

ప్రస్తుత ఎన్నికల్లో కారుకు ప్రతికూల పరిస్థితులు ఎదురు కాబోతున్నాయని భావిస్తున్నందున.. ముఖ్యంగా ప్రజల్లో మార్పు అనే ఆలోచన ఉందన్న అభిప్రాయం వినిపిస్తూండటంతో రిస్క్ వద్దన్న అభిప్రాయాన్ని కల్పిస్తున్నారు. అందుకే అందరితోనూ సమాలోచనలు, సంప్రదింపులు జరుపుతున్నారనే అభిప్రాయాలూ వినబడుతున్నాయి. ఇలాంటి భేటీలు నిర్వహించటం ద్వారా తమ ప్రభుత్వ వైఫల్యాలను, పార్టీ బలహీనతలను తెలుసుకునేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని అంచనా వేస్తున్నారు.

### ముందే సోషల్ మీడియాలో వైరల్ ప్రచారం

ప్రచారం ప్రారంభించిన కొత్తలో యూట్యూబ్‌లో తమ మాటలు, పాటలు, యాసల ద్వారా ఫేమస్ అయిన గంగవ్వతో ఆడి పాడటం, ఛారు కేఫ్‌ల్లో సరాదాగా గడపటం, బిర్యానీ సెంటర్లలో యువతతో కలిసి ఆహారాన్ని ఆస్వాదించటం తదితరాంశాలతో అందరి దృష్టినీ తన వైపునకు తిప్పుకున్న ఆయన%ూ% తర్వాత ముఖాముఖిల ద్వారా మాట్లాడుతున్నారు.

కొంత మంది సినిమా హీరోలతో ఇంటర్వ్యూలు కూడా నిర్వహించారని కానీ వాటిని ప్రస్తుత పరిస్థితుల్లో విడుదల చేయకపోవడమే మంచిదని భావిస్తున్నట్లుగా తెల్సతోంది. ఈ క్రమంలో తమకెదురవుతున్న ప్రతికూల పరిస్థితుల్లోంచి వచ్చిన ఆందోళనను తట్టుకునేందుకు, ఆ రకంగా క్యాడర్‌ను అప్రమత్తం చేసేందుకు కేటీఆర్ ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నారు.

# తెలంగాణకు చేరిన ఢిల్లీ







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నేటితో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయి పోగా ఇక ఒక తెలంగాణ మాత్రమే మిగిలింది. అన్ని పార్టీల జాతీయ నేతలు తెలంగాణలో దిగిపోయారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, కాంగ్రెస్ ముఖ్య నాయకులు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా అందరు తెలంగాణలోనే తిరుగుతు ఒక్కొక్కరు మూడు, నాలుగు సభల్లో పాల్గొంటున్నారు. బీజేపీ తరపున యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వంటి అథిరథ మహరథులు ప్రచారంలో పాలు పంచుకుంటున్నారు. ఎవరెవరు ఎక్కడ ప్రచారం చేస్తున్నారో కూడా అర్థం కానంత బిజీగా తిరిగుచున్నారు. ఇరవై ఎనిమిదో తేదీ సాయంత్రం వరకు ప్రచార గడువు ఉంది. అంటే ఇంకా రెండున్నర రోజులు మాత్రమే. అందుకే ఈ రెండున్నర రోజులు అగ్రనేతలంతా తెలంగాణలోనే మకాం వేయనున్నారు. ప్రధాని మోదీ ఇరవై ఏడో తేదీ వరకు తెలంగాణలో ప్రచారం నిర్వహిస్తారు. ప్రియాంక, రాహుల్ చివరి రోజు వరకు తెలంగాణలో పర్యటించే అవకాశం ఉంది. గట్టి పోటీ ఉందనుకున్న నియోజక వర్గాల్లో అగ్రనేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రధాని మోదీ బీఆర్ఎస్ ముక్త్ తెలంగాణ అని పిలుపునివ్వగా, ప్రియాంకా గాంధీ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలన్న నినాదం ఇచ్చారు. ఇక ఇతర అగ్రనేతలు మార్పు కోసం ప్రచారం చేస్తున్నారు. టీవీ చానల్స్ లో కూడా పూర్తిగా పెయిడ్ ప్రమోషన్సే కనిపిస్తున్నాయి. వచ్చే మూడు రోజుల పాటు ప్రచార హోరు ఉధృతి మరింత పెరగగా ఆ తర్వాత ఒక్కసారిగా సైలెన్స్ గా మారిపోనుంది.

# బీఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయం

**- మళ్లీ అధికారమిస్తే దోచుకుంటారని అమిత్ షా సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిగులు ఆదాయం ఉన్న తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందని కేంద్రం హోంమంత్రి అమిత్ షా అన్నారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో అవినీతి తప్ప ఏం చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో భూముల వేలంలో రూ.4 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు వేలంలో, కాళేశ్వరం ప్రాజెక్టులోనూ భారీగా అవకతవకలు జరిగాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపిస్తే ప్రజల సొమ్ము దోచుకుంటారని ధ్వజమెత్తారు. బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పారు. వరికి క్వింటాల్ కు రూ.3,100 చెల్లిస్తామని, పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల పేరు మీద రూ.2 లక్షలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తామని స్పష్టం చేశారు. పదేళ్లలో తెలంగాణకు రూ.2.50 లక్షల కోట్లు ఇచ్చినట్లు వివరించారు. యువత, దళితులు, వెనుకబడిన వర్గాలు చాలా అసంతృప్తితో ఉన్నారని, ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీకి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఉద్యోగాల పేరుతో మోసం

సీఎం కేసీఆర్ పాలనలో ఉద్యోగాల పేరుతో మోసం చేశారని, లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని గొప్పగా చెప్పి పూర్తి చేయలేదని అమిత్ షా మండిపడ్డారు. 'నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇవ్వలేదు. ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ చేసి కుంభకోణానికి పాల్పడ్డారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ ఇప్పటివరకూ పూర్తి చేయలేదు. 4 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం కలగానే మిగిలింది. తెలంగాణ విమోచన దినోత్సవం కూడా నిర్వహించడం లేదు. ఎంఐఎంకు భయపడి ముస్లిం రిజర్వేషన్లు కల్పించారు.' అని విమర్శించారు. డబుల్ బెడ్రూం, దళిత బంధు పథకాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు చేతివాటం ప్రదర్శించారని ఆరోపించారు. రూ.వేల కోట్లు ఖర్చు చేసినా మిషన్ కాకతీయ పనులు పూర్తి కాలేదని మండిపడ్డారు.

### ఆ మూడూ కుటుంబ పార్టీలే

తెలంగాణలో గత పదేళ్లుగా కుటుంబ పాలనే నడిచిందని అమిత్ షా అన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ మూడూ కుటుంబ పార్టీలేనని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో వీరి జెండాలు వేరైనా అజెండా ఒకటేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లను గెలిపిస్తే, వారు వెళ్లి బీఆర్ఎస్ లో కలుస్తారని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాటాలు చేసి, 1200 మంది యువత బలిదానాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా సాధించుకున్న రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణకు అత్యంత కీలకమైనవని, మీ ఓటు తెలంగాణ, దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం చేసే బాధ్యత తాము తీసుకుంటామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని పునరుద్ఘాటించారు.

డిసెంబర్ 3 గులాబీ బాస్‌కు

# గుబులు పుట్టిస్తుందా

- కేసీఆర్ లో కొరవడిన ఆత్మవిశ్వాసం
- మార్పును కోరుకుంటున్న రాష్ట్ర ప్రజలు
- గతంలో పీకే సర్వేలలో బీఆర్ఎస్ కు వ్యతిరేక ఫలితాలే
- గతంతో పోల్చితే పసలేని ప్రసంగాలతో కేసీఆర్ ఎన్నికల ప్రచారం.
- ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 సీట్లు గెలుస్తుందని బింకాలు పలుకుతున్న లోపల ఓటమి భయం.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో హ్యాట్రిక్ విజయం నమోదు చేయాలని కేసీఆర్ గట్టి పట్టుదలతో ఉన్నారు. అలాగే బీఆర్ఎస్ నేతలు కూడా తమదే విజయమని గట్టిగా ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయి నుంచి వస్తున్న ఫలితాలు మాత్రం కేసీఆర్ ను కొంత కలవర పెడుతున్నట్లే కనిపిస్తుంది.గత తొమ్మిదేళ్ల పాలన చూసిన రాష్ట్ర ప్రజలు మార్పు వైపు అడుగులు వేస్తున్నాట్లు ఇప్పటికే చాలా సర్వేలు చెబుతున్నాయి. గత ఆర్నెళ్ల ముందు బీఆర్ఎస్ కు అనుకూలంగా ఉన్న సర్వేల ఫలితాలు ఎన్నికలు దగ్గరపడే కొద్ది తారుమారు అవుతున్నాయి. అనూహ్యంగా కాంగ్రెస్ వైపు ప్రజా మద్దతు పెరుగు తున్నట్లు సర్వేలు తేల్చి చెబుతున్నాయి. దీంతో ఈసారి ఎన్నికల్లో మార్పు ఖాయమేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే బీఆర్ఎస్ పార్టీపై ప్రజాభిప్రాయం మారుతుందనే సంగతి కేసీఆర్ ముందుగానే గ్రహించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో గతంలో కొన్నాళ్లు కేసీఆర్ కలిసి పని చేసిన సమయంలోనే రాష్ట్రంలో ఐప్యాక్ నిర్వహించిన సర్వేలో బీఆర్ఎస్ కు ప్రతికూల ఫలితలే వచ్చినట్లు టాక్. అందుకే ఆ డ్యామేజ్ ను కంట్రోల్ చేసుకునేందుకే ప్రస్తుతం ఎన్నికల ముందు కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ఓడిపోతే ప్రజలే నష్టపోతారని, కాంగ్రెస్ కు అధికారం ఇచ్చి మోసపోవద్దని ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. కేసీఆర్ ప్రతి ప్రసంగంలోను ఆత్మవిశ్వాసం కొరత స్పష్టంగా కనిపిస్తుందనేది విశ్లేషకులు చెబుతున్నా మాట. పైపైకి 100కు పైగా సీట్లు సొంతం చేసుకుంటామని కేసిఆర్ చెబుతున్నప్పటికి లోలోపల ఓటమి భయం ఆయనను వెంటాడుతున్నాట్లు తెలుస్తోంది. ఈసారి ఎన్నికల ఫలితాలను గతంలో మాదిరి ముందుగానే అంచనా వేయలేక పోవడం కూడా ఒక కారణం. మొత్తానికి ఈసారి కేసీఆర్ అంచనాలకు అందని రీతిలో ప్రజానాడీ ఉందని అందుకే డిసెంబర్ 3న వెలువడే ఫలితాలపై గులాబీ బాస్ లో ఆందోళణ మొదలైందనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో వేచిచూడాల్సిందే.

# మోదీ జేసీబీ, క్రేన్ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదు

**- బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న రేవంత్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ఐఏఎస్ అధికారి ఏకే గోయల్ ఇంటి నుంచి వెయ్యి కోట్ల రూపాయల పంపిణీ జరిగిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇంకా ఆయన నివాసంలో రూ.300 కోట్లు ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన తాము ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా సీఈఓ స్పందించలేదన్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ నుంచి సీఈఓ వికాస్ రాజ్‌కి వంద సార్లు కాల్ చేసినా ఎత్తలేదని .. గోయల్ ఇంట్లో ఏం లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రైతు బంధు నిధుల జమకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడం ద్వారా బీజేపీ, బీఆర్ఎస్ బంధం మరోసారి బయటపడిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, మోడీది ఫెవికాల్ బంధం బలపడిందని రైతుబంధు విషయంలో బీఆర్ఎస్ కు సహకరించేలా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చేలా బీజేపీనే చేసిందని ఆరోపించారు. కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకుని పోలింగ్ కు 4 రోజుల ముందు రైతుబంధు డబ్బులు వేస్తున్నారని, ప్రభుత్వ సొమ్ముతో ప్రజల ఓట్లు కొనాలని బీఆర్ఎస్ చూస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఓట్ల కొనుగోలుకు కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే జనవరిలో రైతుబంధు వేస్తామని ఇప్పుడే రైతుబంధు వేయడం ద్వారా కౌలు రైతులు నష్టపోతారన్నారు. బీఆర్ఎస్ వేస్తున్న రైతుబంధు డబ్బులు పడ్డాయని రైతులు ప్రభావితం కావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ జేసీబీ, క్రేన్ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో ప్రజల ఓట్లు కో కేసీఆర్ భావిస్తున్నారన్నారు. పదేళ్ల పాటు సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ పంచుకొని ఆస్తులు పంచుకున్నారన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకే బండి సంజయ్‌ని తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేశారన్నారు. సర్వేలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇంకా ఇందిరమ్మ ఇంట్లోనే ఉంటున్నాడని రేవంత్ విమర్శిస్తున్నాడన్నారు. కాంగ్రెస్‌కి పడే ఓట్లను చీల్చడానికి బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహం రచిస్తున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పై బీజేపీ చర్యలు తీసుకోకపోవడం వల్లే పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారని.. అయితే వారంతా బీజేపీలో ఉంటే మంచివారు లేదంటే రావణాసురులు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్న బీజేపీ 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

కేసీఆర్ ప్రజాదర్బార్ పెడతాడో, జనతా బార్ పెడతాడో వాళ్ళకే తెలియాలన్నారు. వైన్ షాపులు, బెల్ట్ షాపులు పెట్టి ఉద్యోగాలు ఇచ్చామని చెప్తున్న ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందని రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ ఓటుకు పదివేలు పంచే ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధుకు అనుమతి తెచ్చుకున్న వాళ్ళు దళితబందు, బీసీ బందు, మైనారిటీ బందుకి అనుమతి ఎందుకు తెచ్చుకోలేదు? ఎన్నికల్లో మా పోటీ ఈడీ, ఐటీ తోనే ఉంది. కాంగ్రెస్ నేతలపై ఈడీ దాడులు, గోయల్ ఇంటిపై దాడి, రైతుబంధు విషయంలో మోదీ, కేసీఆర్ స్నేహం స్పష్టంగా అర్థం అవుతోందని రేవంత్ విమర్శించారు. వివేక్ బీజేపీలో ఉన్నప్పుడు ఎలాంటి చర్యలు లేవు. బీజేపీలో ఉన్నప్పుడు రాముడిగా కనిపించిన వివేక్.. కాంగ్రెస్‌లోకి రాగానే రావణసూరుడిగా మారాడు. కేసీఆర్‌ని గద్దె దించేందుకు కంకణం కట్టుకున్నాడు కాబట్టే పొంగులేటిపై దాడులతో హింసిస్తున్నారని మండిపడ్డారు.

# పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**శత శాతం ఉద్యోగులు ఓటింగ్లో పాల్గొనాలి**
**టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లి**
**ఎన్నికల విధుల్లో ఇబ్బందులు తలెత్తితే దృష్టికి తీసుకురావాలి**
**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్**





మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) జిల్లాలోని ఉద్యోగులందరూ విధిగా పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఆ సంఘం ఆధ్వర్యంలో కర్మ చారి కళ్యాణ్ మిషన్ పేరుతో నిర్వహించిన ఉద్యోగుల ఓటు హక్కు అవగాహన సంక్షేమ సదస్సులో, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఫార్మ్ 12 అప్లై చేసి పోస్టల్ బ్యాలెట్లు రానివారు తమ దృష్టికి తీసుకురావాలని, ఎన్నికల విధులలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు, పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల్లో విధులు నిర్వర్తించే చోటనే, ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు క్రమం తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, శత శాతం ఉద్యోగులు ఓటింగ్ లో పాల్గొనాలని, తద్వారా సమాజంలో మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం దక్కుతుందన్నారు, అనంతరం టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఏదైనా ఇబ్బంది తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా తాము జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఫణి రాజ్, ఎండి ఇక్బాల్ పాషా, ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు పోతురాజు శంకర్, రాధా, కార్యాలయ కార్యదర్శి కోటి రఘునాథరావు, కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవచార్యులు, ప్రచార కార్యదర్శి నర్సింలు, కార్యవర్గ సభ్యులు లీల, విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్ మెదక్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు పంపరి శివాజీ, ఆరేళ్ల రామా గౌడ్, నర్సాపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, శేషాచారి, రాకేష్, ఏడుపాయల వనదుర్గ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, సూర్య శ్రీనివాస్, ప్రశాంత్, రామయంపేట యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, అనుముల ప్రభాకర్, నిఖిల్ శ్రీనివాస్, చేగుంట యూనిట్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, తూప్రాన్ యూనిట్ అధ్యక్షులు శంకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జంగం నగేష్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ కార్యదర్శి శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, సలావుద్దీన్, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవల బ్యాలెట్ ఓటింగ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన

## జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) సాధారణ ఎన్నికలు 2023, నియమావళి అమలులో బాగంగా శుక్రవారం ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన అత్యవసర సేవల బ్యాలెట్ ఓటింగ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ వివరాలు వెల్లడించిన ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా , ఈ సందర్భముగా ఎన్నికల అధికారి/కలెక్టర్ మాట్లాడుతూ 80 సం: ఉన్నవారు, పిడబ్ల్యుడి అత్యవసర సేవలసిబ్బంది , రెండు నియోజకవర్గాల లో 781 మంది ఓటర్లకు 648 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ను వినియోగించుకున్నారని తెలిపారు మెదక్ నియోజకవర్గాలలో 80 సం : ఉన్నవారు 229, గాను 209, పిడబ్ల్యుడి ఓటర్లు 163గాను 153, అత్యవసర సేవల ఓటర్లు 72 గాను 32 మొత్తం 394 మంది ఓటర్లకుఓటును వినియోగించుకున్నారని తెలిపారునర్సాపూర్ నియోజక వర్గంలో 80 సం : ల ఓటర్ లు 149 ఉండగా అందులో 133 మంది ఓటర్లు వారి ఓటుహక్కువినియోగించుకున్నారు. పిడబ్ల్యుడి ఓటర్లు 119 మంది ఉండగా 111మంది ఓటర్లు వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అత్యవర సేవలు అందించే ఓటర్లు మెదక్ నియోజక వర్గంలో 72 మంది ఓటర్లు ఉండగా 32 మంది ఓటర్ల వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అత్యవసర సేవలు అందించే ఓటర్లు నర్సాపూర్ నియోజక వర్గం లో 49 మంది ఓటర్లు ఉండగా 10 మంది మొత్తం 254 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించారాని జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ రాజర్షి షా వివరాలు వెల్లడించారు.

## పూట వేశగాళ్లతో దండోరా పోరు

# ఆగదు ఇటుక కిషన్ మాదిగ

**బీజేపీ వైపే మాదిగలు, ఎమ్మార్పీఎస్ సియస్టీ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ**
**బతుకుదెరువు కోసమే టీఎమ్మార్పీఎస్, మాలమహానాడు జెఏసి వేషాలు, తమాషాలు**
**బీఆర్ఎస్ కు పూర్తి మద్దతు తెలిపిన మాల మహానాడు జెఏసి**
**లాస్య నందిత గెలుపుకు మంత్రి తలసాని సమక్షంలో హామీ**







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గంమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,మాదిగలు,మాదిగ ఉప కులాలు భారతీయ జనతా పార్టీ వైపే నిలిచి ఉన్నారని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ తెలిపారు. కొంతమంది టీఎమ్మార్పీఎస్,మాల మహానాడు జాక్ నాయకులు కులంలో చిచ్చు పెట్టేందుకే అధికార పార్టీ టిఆర్ఎస్ కు మద్దతు తెలిపి తమ బతుకులు గడుపుతున్నారని ఎద్దేవ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ ని ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు కష్టపడుతూకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు కోసం అడిగినా లాభం లేకపోవడంతో,గతంలో జాతి బిడ్డలు కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ పై కెక్కి తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా బలిదానం చేసిన పోరాట యోధులు ఎమ్మార్పీఎస్ బిడ్డలు. అదిగాక పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని 2017 నాఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలుపాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముట్టడి కార్యక్రమంలో "ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు భారతి"ప్రాణాలు కోల్పోతూ వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం విదితమే. ఇలా ఎంతోమందిప్రాణాలను బలిదానం చేస్తేనే,30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ సఫలం అవుతున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆహ్వానం మేరకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని "మాదిగల విశ్వరూప మహాసభ"కు విచ్చేశారు. ఈ సందర్భంలో ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో బిజెపికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలపడం మందకృష్ణ మాదిగ చూపిన దారిలో ముందుకు సాగుతున్నామని వివరించారు. టిఎమ్మాఆర్పీఎస్ ,మాల జెఏసి పేరు చెప్పుకుని కొద్దిమంది నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో 58 శాతం మాదిగ ఓటర్లు ఉన్నారని వారందరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి గెలిపించుకుంటారని జోస్యం చెప్పారు. గత ప్రభుత్వాల హయాములో ఏనాడైనా మాదిగలకు న్యాయం జరిగిందా? వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి వైఫల్యం చెందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ పార్టీలలో సామాజిక న్యాయం కొరబడిందని, దళితులు బీసీలను ఏనాడు ముఖ్యమంత్రి చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే "బీసీ"ని ముఖ్యమంత్రి చేస్తామని బీజేపీ పార్టీ స్పష్టం చేయడంతో మాదిగలు మాదిగ ఉపకులాలు బీసీల్లో కొత్త ఆశలు రేకెత్తించాయి. మరొకవైపు మాదిగ విశ్వరూప సభను పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనడం, వర్గీకరణ పోరు తారాస్థాయికి చేరిందని చెప్పక తప్పదని గుర్తు చేశారు. పార్లమెంట్ సెక్రటరీ తో వర్గీకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ చేస్తున్న పోరాటం చివరి ఘట్టానికి చేరింది. వర్గీకరణ చేసేందుకు బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టేందుకు ప్రధాని మోడీ బిజెపి చొరవ చూపడంతో వర్గీకరణ చేయడమే తరువాయి భాగమే అన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ సందర్భంలో మాదిగలందరూ బిజెపిని గెలిపించాలని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు అజిత్ కల్యాణ్,బిజెపి మహంకాళి జిల్లా సెక్రటరీ భాగ్యలక్ష్మి, ,డివిజన్ ప్రెసిడెంట్ వార్డ్ మూడు అనురాధ, కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ సునీల్, పండిత్ అంబేద్కర్,ఏఎస్ఓ జయరాజ్, తిరుపతిరావు, బాల నరసింహ, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

**...ఎమ్మార్పీఎస్, మాల మహానాడు జాక్ బిఆర్ఎస్ పార్టీకి మద్దతుతెలిపింది:**

కంటోన్మెంటులో బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను గెలిపించేందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని ఈ సందర్భంగా వివరించారు మాల జాక్ అంజయ్య. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్పల్లి లో మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సమావేశంకు పశు సంవర్ధక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సమక్షంలో మాల మహానాడు జాక్ భారత రాష్ట్ర సమితికి పూర్తిస్థాయిలో మద్దతు తెలపడం విశేషం. కాగా మాలల కోసం ప్రత్యేక భవనంతో పాటు 18 డిమాండ్లను సీఎం కేసిఆర్,మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లామని స్పష్టం చేశారు. రైతు బంధు రైతు భీమా రుణమాఫీ 1500కు పైచిలుకు రెసిడెన్షియల్ స్కూలు విద్యార్థుల కు విద్యా బోధన చేయడం ప్రత్యేకమన్నారు. కేసిఆర్ కిట్టు తో పాటు విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు వెళ్లే ఎస్సీ,ఎస్టీ బీసీ విద్యార్థుల కోసం 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత కేసిఆర్ కే దక్కిందని ఈ సందర్భంగా కొనియా డారు. తాజాగా ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని సీఎంగా కేసిఆర్ మూడోసారి పదవి బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన లాస్య నందితను గెలిపించి సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తామన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు మరువలేవని ఆయన వారసత్వాన్ని లాస్య కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాలమహానడుగు సంబంధింత బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం ప్రచారంలో జోరు పెంచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

## బండారి లక్ష్మారెడ్డి



కాప్రా(ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం లోని అశోక్ నగర్ ఎన్ఎఫ్సీ కార్మికులు తమ విధులకు హాజరయ్యే సమయంలో వారితో కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్ఎఫ్సీ లో పనిచేస్తున్న కార్మికులకు అండగా ఉంటానని ప్రతి ఒక్కరిని వారి ఇంటి దగ్గర, కంపెనీ దగ్గర కూడా కలిసి మద్దతు కోరామని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 24 గంటల కరెంటు రావడంతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు ఎన్ఎఫ్సి వర్కర్స్ యూనియన్ ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి పూర్తి మద్దతు తెల్పుతున్నట్లు యూనియన్ మాజీ అధ్యక్షులు రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల పూర్తి మద్దతు బండారి కుటుంబానికి ఉంటుందని,ఆ కుటుంబంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,మాజీ ఏ ఎస్ రావ్ నగర్ కార్పొరేటర్ పావని రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లాస్య గెలుపు కోసం జిఎంఆర్ గడపగడపకు ప్రచారం.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బొర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకటో వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరించారు. బోర్డులో ప్రజలందరికీ ఉచిత తాగునీరు అందించిన ఘనత కేటీఆర్ సీఎం కేసీఆర్ లకే దక్కిందని , గతంలో ఎస్సిబీ నీటి బకాయిలు మాఫీ, తొమ్మిది కోట్ల రూపాయలతో ప్యాట్నీ నాల తూములను నిర్మాణం చేయడంతో ప్రస్తుతం ఎక్కడకూడా వర్షం నీరు ఆగడంలేదన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలకు ఎల్వోసి ద్వారా వెయ్యిల్లో ప్రజలకు మేలు జరిగిన విషయాన్ని గుర్తు చేశారని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. డబల్ బెడ్ రూమ్లు బోర్డు పరిధిలో మూడు చోట్ల నిర్మించి పేద ప్రజలకు ఉచితంగా అందించిన ఘనత ఈ ప్రభుత్వానికిదక్కిందన్నారు. నియోజకవర్గ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన దివంగత ఎమ్మెల్యే ఆయన వారసురాలిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల మధ్య నిలిచి మీ కూతురుగా మీమధ్య నిలిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కంటోన్మెంట్ ప్రజల కోసం వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్న కేసిఆర్ కు లాస్యను గెలిపించి బహుమానంగా ఇవ్వాలని, సీఎం కేసీఆర్ మూడోసారి అధికారం చేపట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు మహిళలకు వంట గ్యాస్ ధరలను తగ్గించి 400కే ఇస్తామని హామీ ఇవ్వడం సుభసూచిక మన్నారు. జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆరెఎస్ సినియర్ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఒకటో వార్డులోని పెన్షన్ లైన్ బోయినపల్లి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆరెఎస్ సినియర్ నాయకులు నర్సింహ్మా, సురేష్, విజయ్, శ్రీధర్,వార్డు మైనారిటీ ప్రెసిడెంట్ ఆసియన్ ఖాన్ ఇర్ఫాన్,అతీర్ ఇమ్రాన్, జామ్ షలీఫ్ కుమార్ సందని, ఖదీర్ వాహర్ హజ్జు అనీఫ్ మత్తెన్ తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ వృత్తిని వదులుకొని తెలంగాణకు...



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ అభ్యర్థి రేకులపల్లి భూపతి రెడ్డి తరపున ఆయన సతీమణి ,ఇంకా బంధువులు కలిసి ప్రచారం నిర్వహించారు. భూపతి రెడ్డి డాక్టర్ వృత్తినే వదులుకొని తెలంగాణ ఉద్యమంలో మొట్టమొదటి వ్యక్తి జెండా మోసి ఉద్యమంలో రాజకీయాల్లోకి వచ్చారు ప్రజలకు సేవ చేయాలని వచ్చారు. అలాంటి వ్యక్తిని ఇంతకు ముందు ఓడించి అంటే టికెట్లు ఇస్తామంటూ తనకు చెప్పి కట్టలు పట్టుకొచ్చిన వారికి జెండా మోయని వారికి టీఆర్ఎస్ టికెట్ ఇచ్చి జండా మోసిన వారిని పక్కకు పెట్టారని ఇప్పుడు కచ్చితంగా మేము గెలుస్తాం పదేళ్లు ఏమి చేయలేదు అంతా మంచి కోసం జరుగుతుందనికెసిఆర్ ఒక్కడే జెండా మోస్తే రాలేదు తెలంగాణ పూర్తి టైంలో పాల్గొని డాక్టర్ వృతిని పక్కకు పెట్టి ఎన్నికలలో ప్రచారంలో ఆమె అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మూడు ఎకరాలు, దళిత బంధు బీసీ బందు ఇప్పుడు టిఆర్ఎస్ బందు జరుగుతుందని ఆమె అన్నారు. ధర్పల్లి లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని దూరం అందించిన భూపతిరెడ్డి సతీమణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండలా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్న బాల్రాజ్, పుప్పాల సుభాష్, మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కూకట్ పల్లి నియోజకవర్గం

# ప్రచారంలో బండి లకుమాదేవి





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఇంటింటి ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి మోతీ నగర్ పలు కాలనీలలో ప్రచారం చేశారు. బండి లకుమాదేవి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో కూకట్ పల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారని వివరణ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకి చాలా ఉపయోగపడతాయని ఆమె వివరించారు.మహిళలకి పెద్దపీటం వేశారని మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని ఈ నెల 30వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేసి బండి రమేష్ నీ గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ కు జై కొట్టిన హమాలీలు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ కు ఘన స్వాగతం పలికిన హమాలీకూలీలు. ప్రచారం లోభాగంగా విచ్చేసిన తన అభిమాన నాయకుడు మా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ ను వారు అక్కున చేర్చుకుని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేస్తానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఒకపక్క కేంద్రం,మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లుగా అధికారాన్ని అనుభవించాయి తప్పా ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యంచేశారని,వారి వ్యక్తి గత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. హమాలీలు అన్ని విధాలా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కూకట్ పల్లి ప్రాంత హమాలీలకు కనీస వసతులకు నోచుకోకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవసరం ఆశన్నామైందని బండి రమేష్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వెంటనే హామీలను నెరవేరుస్తామన్నారు హస్తంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ అధ్యక్షులు నర్సింహా, శంకర్, రాజు, సచిన్, రేష్మ, మేసయ్య, రాఘవేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ప్రభుత్వ విప్ గాంధీ

**- శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గులాబీ పార్టీ దే విజయం - రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం**

**- రాబోయే ఎన్నికల్లో మా పూర్తిస్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీ కే - ముక్తకంఠంతో నినదించిన కాలనీ వాసులు**






శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) నియోజకవర్గంలో ముచ్చటకు మూడోసారి తన విజయం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరికెపూడి గాంధీ అన్నారు శనివారం నాడు చందానగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ హిల్ పార్క్ ఫెడరేషన్ అసోసియేషన్ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా అపర్ణ హిల్ పార్క్ ఫెడరేషన్ కాలనీ వాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు గాంధీ కే ఉంటుంది అని ,వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కోసం కృషి చేస్తాం అని,నిత్యం అందుబాటులో ఉండి ,మాకు ఎల్లవేళలో అందుబాటులో ఉండి మాకు అన్ని విధాలుగా అండగా ఉంటారు అని, శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేవిధంగా కృషి చేశారని ,మంచి మనసున్న వ్యక్తి ఆరెకపూడి గాంధీ ని మళ్ళీ గెలిపించుకుంటాం అని కాలనీ వాసులు, నాయకులు ముక్తకంఠంతో తెలిపారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని, ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ నిర్మాణము కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహిళ పక్షపాతి ,మైనార్టీ ల సంక్షేమానికి కృషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అనేక సంక్షేమ పథకాల తో అలరిస్తున్నారు అని, అందులో భాగంగా కల్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లకు 1 ,00 ,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని , ఆసరా పింఛన్లు ,ఒంటరిమహిళా పింఛన్లు,కెసిఆర్ కిట్,కంటి వెలుగు,రైతు బంధు ,రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి అనేక గొప్పసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని ప్రభుత్వ విప్ గాంధీ తెలియజేసారు. ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చి దిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై ముఖ్య మంత్రి కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో %×% రంగం , అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో ముఖ్య మంత్రి కేసీఆర్, కెటిఆర్ దూర దృష్టితో ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి యస్ ఆర్ దిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యం తో యస్ అర్ డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినది అని, యస్ అర్ డిపి లో 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయినవి అని, మరొకటి పురోగతిలో ఉంది అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ప్రత్యమ్నాయ రోడ్లు ,ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనల తో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది .చాల సంతోషంగా ఉంది అని , ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కెటిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే దైవం శివాలయం

## - గుట్టపై వెలిసిన పుట్టలో నుండి వెలిసిన శివలింగం



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో రామడుగు ప్రాజెక్టులో గల మంచెలగుట్ట స్వయంభు శివలింగం ఇక్కడ పుట్టలో నుండి పుట్టిన శివలింగం పక్కనే నల్ల పోచమ్మ గుడి మరోపక్క గంగమ్మ గుడి వెలిసినది ఈ దేవుడి దగ్గరికి భక్తులు ప్రతి సోమవారం భారీ సంఖ్యలో వచ్చి పూజలు చేయడం జరిగినది ఇక్కడ కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఈ గుడి మహత్యం కోరిన వారి కోరికలు తీర్చే దైవమని జిల్లా అంతటాకి తెలిసిపోతుంది అందుకే రోజురోజు దినాభివృద్ధిగా పురాతన నుంచి వెలిసిన గుడి నుంచి శివలింగం వచ్చింది అంటే స్వయంభు అని అంటారు ఈ గుడిలో దర్శనానికి బాజి రెడ్డి జగన్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అందరికీ ఈ గుడి కొరకు డెవలప్మెంట్ కొరకు ఏ విధమైన సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన ప్రకారం సిసి రోడ్డు వేయడం జరిగింది ఇంకా భక్తుల రద్దీ ఇక్కడ ఎక్క అని అనిపిస్తుందని అన్నారు. ఈ గుడికి సంబంధించిన అభివృద్ధి మేము గెలిచిన తర్వాత ఈ గుడికి సంబంధించి మంచి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చే అభివృద్ధి చేస్తామని ఆయన మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు గ్రామ కమిటీ విలేజ్ కమిటీ దేవాలయ కమిటీ భక్తులు అందరూ పాల్గొన్నారు

## మీ ఓటు వేసి నన్ను గెల్పించండి ప్రవేటు ఉపాధ్యాయులతో బండారి లక్ష్మారెడ్డి




కా(ప్రా(ప్రశ్నన్యూస్)ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్తూ,ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ప్రిన్సిపల్స్ సత్తిరెడ్డి, రాంచందర్ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం రింగ్ రోడ్ సమీపంలో లో

# మినీ టూరిస్ట్ బస్సు బోల్తా



శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )శ్రీశైలంలోని మణికేశ్వరిమాత ఆలయానికి వెళ్లే దారిలోని క్షేత్ర రింగ్ రోడ్డులో భక్తులకు చెందిన మినీ టూరిస్ట్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది తప్పిన పెను ప్రమాదం హైదరాబాద్ కు చెందిన టూరిస్ట్ బస్సు భక్తులతో శ్రీశైల మల్లన్న దర్శనార్థం క్షేత్రానికి వచ్చి భక్తులను దర్శనానికి వదిలివేసి టోల్గేట్ దగ్గర నుండి ఔటర్ రింగ్ రోడ్డుపై అతివేగంగా వచ్చి అదుపు చేయలేక బోల్తా వేసినట్టుగా సమాచారం అదృష్టవశాత్తు బస్సులో భక్తులు ఎవ్వరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది, సమాచారం రావడంతో శ్రీశైలం సిఐ దివాకర్ రెడ్డి ఎస్ఐ లక్ష్మణ రావు స్థలానికి చేరుకున్నారు

## విద్యార్థులు ఎన్నికలపై

## అవగాహణ పెంపోందించుకోవాలి




కోయిలకొండ(ప్రశ్న న్యూస్) నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులనే నినాదానికి అనుగుణంగా ఎన్నికల్లో ఓటు వేసే విధానంపై ప్రతి విద్యార్థి అవగాహణ పెంపోందిచుకోవాలని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బి.రాంమోహన్ రావు పిలుపునిచ్చారు. శనివారం నాడు తమ పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఎలక్షన్లలో ఓట్



వేయడంపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన మాక్ పోల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లీడర్ ఎంపిక కొరకై ఎన్నికలను నిర్వహించి విద్యార్థులకు ఎన్నికలపై అవగాహణ కల్పిస్తు ఓటు వేసే విధానాన్ని వివరించారు. పాఠశాల లీడర్ ఎంపిక ఓటింగ్ లో 10వ తరగతి విద్యార్థినులు అనూష, శృతికీర్తనలు పోటీ చేయగా శృతికీర్తన విజయాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, కిషన్, జగదీష్ రెడ్డి, మల్లీకార్జున్, చంద్ర ప్రకాష్ రెడ్డి, వెంకట్రాముడు, మంగమ్మ, సంతోష్ జీ తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి గెలవడానికి

## మైనార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం

ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న టిఆర్ఎస్ మైనార్టీ సెల్ కార్యవర్గం, అధ్యక్షుడు నజీర్ ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు వైస్ గా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటేయండి అని అడుగుతున్న నాయకులు ఇప్పటిదాకా చేసిన పనులు కొన్ని ఉన్నాయి ఇంకా కూడా చేసే పనులు ఉన్నాయి కాబట్టి కారు గుర్తుకు ఓటేసి గోవర్ధనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నజీర్ యూత్ నాయకులు టిఆర్ఎస్ మైనార్టీ యువత పాల్గొన్నారు

ప్రజాప్రశ్న

హైదరాబాద్, ఆదివారం 26, నవంబర్, 2023

# బ్లాక్ మెయిలింగ్ క్యాంపెయినింగ్

## స్ట్రాటజీ వర్కౌట్ అవుతుందా.?

ప్రారంభించాయి.

### కాంగ్రెస్ గెలిస్తే పాత రోజులొస్తాయంటున్న బీఆర్ఎస్

ఈ ఎన్నికల్లో అధికార పార్టీ అయిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ తన ప్రధాన ప్రత్యర్థి ఏంటో చెప్పకనే చెప్పింది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ నేతలు మళ్లీ కాంగ్రెస్ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఓటర్లకు చెప్పి భయపట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణలో రైతులకు కష్టకాలం తప్పదని తమ ప్రచారంలో పదే పదే చెప్తున్నారు. మూడు గంటల కరెంటు మాత్రమే ఇస్తారని 24 గంటల కరెంటు తెలంగాణలో రైతాంగానికి ఉండదని ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పుడు రైతులకు కనీసం ఐదు గంటల విద్యుత్ ను కాంగ్రెస్ ఇవ్వలేకపోతుందని చెప్తున్న కారు పార్టీ, కాంగ్రెస్ గెలిస్తే తిరిగి అదే పరిస్థితి వస్తుందని ఎన్నికల సభల్లో ప్రధానంగా ప్రస్తా వించడం విశేషం. దీంతో పాటు ధరణిని తొలగిస్తామని కాంగ్రెస్ చెబుతోందని, అదే చేస్తే రైతులకు తమ భూములపై శాశ్వతంగా హక్కులు కోల్పోవాల్సివస్తుందని బీఆర్ఎస్ తన ప్రచారంలో హైలెట్ చేస్తుండటం గమనార్హం. దీంతో పాటు కాంగ్రెస్ కు ఓటు వేస్తే సింగరేణిని ప్రయివేటీకరిస్తారని కార్మిక వర్గం టార్గెట్ గా మాట్లాడటం వ్యూహంలో భాగమే.

### కారు మళ్లీ గెలిస్తే, కేసీఆర్ కు లాభం, ప్రజలకు నష్టమంటోన్న కాంగ్రెస్

తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఛాలెంజ్ చేస్తోన్న కాంగ్రెస్ పార్టీ సైతం బ్లాక్ మెయిలింగ్ స్ట్రాటజీని అమలు చేస్తోంది. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే కేసీఆర్ ఫ్యామిలికే లాభం తప్ప ప్రజలకేమి ఒరగదంటూ ప్రచారానికి దిగింది. కారు గుర్తుకు ఓటు వేస్తే కేసీఆర్ కుటుంబంలోని వారికే పదవులు వస్తాయి తప్ప రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని ఓటర్లను ప్రభావితం చేస్తోంది. తన సోషల్ మీడియా క్యాంపెన్ లో కూడా ఇవే అంశాలతో వీడియోలు చిత్రీకరించి ప్రచారం చేస్తోంది. అంతే కాకుండా ఎన్నికల తేదీ దగ్గరపడ్డాక రైతు బంధు రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తోందని, ఇది ఇప్పుడు తీసుకుంటే రైతు కూలీలకు నష్టం కలుగుతుందని తాజాగా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రచారం మొదలు పెట్టారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు కూలీలకు తాము ఇస్తామన్న 12 వేల రూపాయల ఆర్థిక సాయం కోల్పోవడం ఖాయమని భయపెట్టే ప్రయత్నం హస్తం పార్టీ చేస్తోంది.

### బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే పాలన దారుస్సలాం నుంచే అంటోన్న బీజేపీ

తెలంగాణ ఎన్నికల బరిలో ఉన్న బీజేపీ సైతం తన ప్రచారం ఇదే నెగిటెవ్ మోడ్ లో ప్రారంభించింది. బీసీ ముఖ్యమంత్రి కావాలంటే అది బీజేపీతోనే సాధ్యమని పాజిటీవ్ గా ప్రచారం ప్రారంభించినా, ఎన్నికల తేదీ దగ్గర పడటంతో తమకు ఓటు వేయకపోతే బీసీలకు అన్యాయం జరుగుతుందని చెప్పుకుంటూ వస్తోంది. అంతే కాకుండా బీఆర్ఎస్ పార్టీ హైకమాండ్ ఎం.ఐ.ఎం పార్టీ అని, పాలన అంతా దారుస్సలాం నుండే జరుగుతుందని హిందూ కార్డుతో ఓటర్లను భయపట్టే ప్రయత్నం చేస్తోంది. దీంతో పాటు రాష్ట్రాన్ని ఇప్పటికే అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ గెలిస్తే, మరింత అప్పుల్లోకి తెలంగాణ కూరుకుని పోవడం ఖాయమని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని, అవినీతి పెరిగిపోతుందని చెప్పి తమకే ఓటువేయాలని కమలం నేతలు తమదైన వ్యూహంతో ప్రచారం చేస్తున్నారు.

### బీఎస్పీ, లెఫ్ట్ పార్టీలు సైతం ఇదే స్ట్రాటజీ

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ లతో పాటు బీఎస్పీ, వామపక్ష పార్టీలు సైతం ఇదే స్ట్రాటజీతో ఎన్నికల ప్రచారం చేస్తున్నాయి. తాము గెలవకపోయినా పర్వాలేదు ప్రత్యర్థి పార్టీలు గెలిస్తే మాత్రం మీకు నష్టం తప్పదంటూ చేస్తోన్న ప్రచారం ఇప్పుడు ఎక్కువగా సాగుతోంది. ఇలా అన్ని పార్టీలు తాము గెలిస్తే ఏం చేస్తామన్న హామీలను పక్కన పెట్టి పక్క పార్టీ గెలిస్తే ఏం నష్టం జరుగుతుందన్న అంశాలను హైలెట్ చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితేఈ నెగిటెవ్ మోడ్ ప్రచారం ఓటర్లను ఏమోషనల్ బ్లాక్ మెయిలింగ్ చేయడమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పక్క పార్టీ తప్పులను ఎత్తిచూపడం సర్వసాధారణమయినా...తమకు ఓటు వేయకుండా పక్క పార్టీకి ఓటు వేస్తే మీ గతి ఇంతే అన్న రీతిలో ప్రచార పర్వం సాగడం ఆరోగ్యకరమైన రాజకీయాలు కావని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ప్రస్తుత రాజకీయాలు యుద్ధంతో సమానమని అందులో భాగంగానే ఓటర్లను ఆకట్టుకునేందుకు సామ, దాన, బేధ, దండోపాయాలను అన్ని పార్టీలు ప్రయోగిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఇవన్నీ గమనిస్తున్న తెలంగాణ ఓటర్ పై ఈ ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ పొలిటికల్ స్ట్రాటజీ వర్కట్ అవుద్దా లేదా మాత్రం వేచి చూడాల్సిందే.

# జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

ఈ మేరకు ఆదేశాలు ఇస్తోంది. డిసెంబర్ 1నుండి ఏఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య శ్రీ పథకం పై అవగాహన కల్పించాలని ఆరోగ్యశ్రీ సిఇఓ డాక్టర్ వెంకటేశ్వర్ ఇవాళ ఆదేశించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు జనవరి 1నుండి జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి ఎఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ బ్రోచర్లను అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు.శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారులతో సీఈవో వెంకటేశ్వరి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో 26 జిల్లాల ఎఎన్ఎంలు పాల్గొన్నారు. ఇందులో ఆరోగ్యశ్రీ బ్రోచర్ లోని ప్రతి విషయాన్నీ ప్రజలకు వివరించాలని వారికి సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం యొక్క లక్ష్యాల్ని , ప్రయోజనాల్ని తెలియజేయాలన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ యాప్ ను ప్రతి కుటంబంలో కనీసం ఒక్కరి ఫోన్ లో ఐనా ఇన్ స్టాల్ చేయించాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ యాప్ లో ఉన్న ప్రతి ఆప్షన్ నూ లబ్దిదారులకు వివరించాలని ఆరోగ్య శ్రీ సిఇవో డాక్టర్ వెంకటేశ్వర్ ఏఎన్ఎంలకు సూచించారు. దీంతో వారు ఈ కార్యక్రమం చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నారు.

# ప్రజల్లోకి నారా లోకేష్, భువనేశ్వరి

భావించారు. అయితే రెండున్నర నెలలపాటు అంతరాయం ఏర్పడటంతో ఈ పాదయాత్ర విశాఖపట్నంలోనే ముగించాలని లోకేశ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సమయానికి ఎన్నికలు కూడా సమీపిస్తాయి కాబట్టి ఇతర కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండటంతో విశాఖతో ఫుల్ స్టాప్ పెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.పాదయాత్ర ఉదయం పది గంటలకు ప్రారంభమవుతుందని, అదే రోజు సాయంత్రం తాటిపాకలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు చెప్పా రు. లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవంతం చేసేందుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని టీడీపీ నాయకుల సమావేశం నిర్వహించారు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఒకవైపు, లోకేశ్ మరో వైపు పాదయాత్రలు చేసి టీడీపీ, జనసేన నాయకుల మధ్య సమన్వయం పెంచి ప్రభుత్వంపై పోరాడుతున్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మనస్థాపానికి గురై మరణించిన వారి కుటుంబాలను పరామర్శించడానికి నిజం గెలవాలి అన్న పేరుతో ఆమె ఒక యాత్రను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ యాత్ర చేపట్టిన కొద్ది రోజులకే జైలు నుంచి చంద్రబాబు విడుదల కావడంతో మరో జిల్లా పర్యటన ఖరారు కాలేదు.ఇప్పుడు ఆమె పర్యటనలపై కూడా రూట్ మ్యాప్ ఖరారు అవుతోంది. వారానికి మూడు రోజులపాటు ఆమె పర్యటనలు ఉండేలా కార్యక్రమం తయారవుతోంది. లోకేశ్ గోదావరి జిల్లాల్లో పర్యటిస్తున్నందువల్ల ఆ రాయలసీమ, ఇతర కోస్తాజిల్లాల్లో ముందుగా ఆమె పర్యటనలు ఉండేలా చూడాలని నిర్ణయించారు. భువనేశ్వరి యాత్రం ఆపటం పైన రాజకీయంగా విమర్శలు వచ్చాయి. డిసెంబర్ లోనే తిరిగి యాత్ర ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# చివరి దశకు చేరిన పోరులో గెలుపెవరిది.?

మరో అయిదు రోజుల్లో ప్రచారం ముగియనుండగా బీజేపీ సామాజిక సమీకరణాలు తమకు కలిసి వస్తాయని అంచనా వేస్తోంది. ఈ సమయంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతుండగా బీఆర్ఎస్ తమదే గెలుపు అని ధీమా వ్యక్తం చేస్తోంది. కానీ, గ్రౌండ్ రియాల్టీ ఏంటనేది అంతుచిక్కడం లేదు.

# ఉప్పల్ ప్రజలు బండారి లక్ష్మారెడ్డి కి బ్రహ్మారథం పడుతున్నారు : కోండ్రోన్ పల్లి గిరిబాబు మహారాజ్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతపూర్ డివిజన్లో ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి మద్దతుగా గోకుల్ నగర్, ఎండోమెంట్ కాలనీ, ఆర్టిసి కాలనీ, లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లు ప్రజలు బండారి లక్ష్మారెడ్డి విజయం తథ్యం అని చెప్పడం తో రెట్టింపు ఉత్సాహం తో పార్టీ శ్రేణులు ఆటపాటలతో ప్రచారాన్ని మరింత రంజింప జేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు,జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ముక్త్ తెలంగాణ లక్ష్యం

వచ్చేందుకు కృషి చేస్తున్నాం. పథకాలన్నీ బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారాయి. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను బీఆర్ఎస్ మోసం చేసింది. పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువత దగా పడ్డారని విమర్శించారు.

### నా మాటలే గ్యారంటీ

నేను ఇచ్చే మాటలే గ్యారంటీ. దేశానికి బీసీని ప్రధాని చేసింది కూడా బీజేపీనే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఎప్పుడు డబ్బులు అవసరమైనా అప్పుడు నీటి పారుదల పథకాలు పెట్టుకున్నారు. ప్రజాధనం అంతా కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వెళ్ళిందని మోదీ అన్నారు. పేరు మారినంత మాత్రాన వీరి బుద్ధి మారదు. యూపీఏ ఇండియా కూటమిగా మారింది. టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారింది. ఇండియా కూటమి అంటూ మళ్లీ మోసం చేసేందుకు జతకట్టారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వారి పిల్లల కోసం చూసుకుంటారు. బీజేపీ మాత్రం ప్రజల పిల్లల కోసం ఆలోచిస్తుందన్నారు.

### ఓడిపోతామన్న భయంతోనే కేసీఆర్, రేవంత్ రెండు చోట్ల పోటీ

కేసీఆర్, రేవంత్ ఇద్దరూ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. కామారెడ్డి ప్రజలకు మంచి అవకాశం వచ్చింది. అవినీతి, కుటుంబ పాలనను ఓడించే అవకాశం వచ్చింది. ఆ ఇద్దరూ తమ నియోజకవర్గాల్లో ఓడిపోతామని తెలిసే రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో విజయ కోసం ఈ రెండు పార్టీలు కుట్రలు పన్నుతారన్నారు. బీఆర్ఎస్ నుంచి తెలంగాణకు విముక్తి లభించాలి. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం. బీజేపీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మోదీ భరోసా ఇచ్చారు.

### బీసీని ముఖ్యమంత్రిని చేసి తీరుతాం

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించాం. తెలంగాణలో మాదిగ సమాజానికి తీరని అన్యాయం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ కోసం కమిటీని వేశాం. బీఆర్ఎస్ దళితుడిని సీఎంని చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకుంది. తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పింది. గ్యారంటీలను పూర్తి చేయడమే మోదీ గ్యారంటీ. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని మాట ఇచ్చాం. సీఎంను చేసి తీరుతామని మోదీ ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బీసీల కోసం ఏం చేయలేవన్నారు. ప్రధాని నరేంద్ర ఆదివారం, సోమవారం కూడా ప్రచారం నిర్వహించనున్నారు.

# రాహుల్ కు కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు

మాత్రమే కాదా? ఇదేనా నిరుద్యోగులైన మీ ప్రేమ.? మా ప్రభుత్వం ఏడాదికి సగటున నింపిన సర్కారు కొలువులు 16,850 కాంగ్రెస్ హయాంలో(2004-14) సంవత్సరానికి ఇచ్చింది కేవలం 1012 జాబులు! ఇదీ మీకూ మాకూ వున్న తేడా! మీరొచ్చి మాకు సుద్దులు చెబితే ఎట్లా.? జీవితంలో ఎప్పుడైనా ఉద్యమం చేసావా.? యువత ఆశలు ఆకాంక్షలు తెలుసా.? పోటీ పరీక్షలు రాసినవా.? ఇంటర్వ్యూ కు వెళ్లినవా.? ఉద్యోగార్థుల ఇబ్బందులు ఏమన్నా అర్థమైతయా నీకు.? అని ప్రశ్నించారు.'95 శాతం ఉద్యోగాలు స్థానిక బిడ్డలకే దక్కేలా కొత్త జోనల్ వ్యవస్థను తీసుకొచ్చిన నిబద్ధత మాది.! మా కొలువులు మాకే దక్కాలన్న ఉద్యమస్ఫూర్తిని నిలబెట్టి నియామకాల నినాదాన్ని నిజం చేసిన వాస్తవాన్ని కాదనగలవా.?1972 లో సుప్రీంకోర్టు ముల్కీ నిబంధలను సమర్థిస్తూ తీర్పునిస్తే పార్లమెంట్ లో చట్టంచేసి ముల్కీ రూల్స్ ను రద్దుచేసి తెలంగాణ స్థానికత హక్కులకు సమాధికట్టింది మీ కాంగ్రెస్ పార్టీ కాదా.? ఆరుసూత్రాలు 610 జీవోలు గిర్ గ్లానీ నివేదకలు తుంగలో తొక్కి హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా మార్చేసి నాన్ లోకల్ కోటాలు పెట్టి తెలంగాణ యువతకు దక్కాల్సిన కొలువులను కొల్లగొట్టి తీరని అన్యాయం చేసిన ద్రోహులు మీరు కాదా.? మీ పనికిమాలిన పాలనలో ఉపాధిలేక ఉద్యోగాల్లేక నిరాశా నిస్పృహలతో తెలంగాణ యువత తుపాకులు చేతబట్టి అడవిబాటపట్టి నక్సలైట్లలో చేరింది నిజమా.? కాదో చెప్పాలన్నారు కేటీఆర్.వేలమంది యువకుల్ని పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపి ఎన్కౌంటర్ల పేరుతో నిత్యం నెత్తుటేర్లు పారించిన కర్కశ మైన పాలన మీది కాదా.? మీ కాలంలో ఏపీపీఎస్సీ అక్రమాలకు అడ్డాగా మారి అంగట్లో బేరంపెట్టి కొలువులను అమ్ముకోలేదా.? ప్రాంతీయ వివక్షతో ఇంటర్వ్యూల ముసుగులో తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాకుండా చేసింది నిజం కాదా.? 1952లో నాన్ ముల్కీ గోబ్యాక్ ఇండ్లీ సాంబార్ గో బ్యాక్ అని నినదించిన విద్యార్థులపై తూటాలు పేల్చి..ఏడుగురు తెలంగాణ ముద్దు బిడ్డల్ని చంపిన దుర్మార్గులు.. దోషులు మీరు కాదా.? 1969లో జై తెలంగాణ అని నినదించిన 369 మంది యువత గుండెల్లో తుపాకిగుండ్లు దించి పొట్టనపెట్టుకున్న నర హంతకులు మీరు కాదా.? అని రాహుల్ గాంధీకి ప్రశ్నల వర్షం కురిపించారు.2004లో తెలంగాణకు ఇచ్చిన మాటతప్పి పదేండ్లు కాలయాపన చేసి వందల మంది యువతీ యువకుల ఆత్మబలిదానాలకు కారణమైన నేరం మీదికాదా. సోనియగాంధీ బలిదేవతని మీ పీసీసీ ప్రెసిడెంటే చెప్పింది అబద్ధమా.? కర్ణాటకలో 100 రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్న మీ ప్రగల్భాలు ఏమయ్యాయి? 6 నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెబ్తవా.? వాగ్దానం చేసి యువతను వంచించలేదా.? మీరు రాజ్యం ఏలుతున్న రాజస్థాన్ లో చత్తీస్ గఢ్ లో, హిమాచల్ ప్రదేశ్ లో ఉద్యోగాల భర్తీహామీని మరిచి నిరుద్యోగులను నిండా ముంచింది నిజం కాదా.? మీరు ప్రకటించిన పసలేని జాబ్ కేలండర్ ఒక పచ్చి మోసం కాదా.? ఎన్నికల కోడ్ అమల్లో ఉండే 2024 మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఉద్యోగ పరీక్షలు ఎట్లా సాధ్యం.? యువతను మభ్యపెట్టి నాలుగు ఓట్లు వేయించుకునే నాటకం తప్ప చిత్తశుద్ధి ఏమైనా కనిపిస్తుందా.? అని రాహుల్ గాంధీని ఎక్స్ లో ప్రశ్నించారు మంత్రి కేటీఆర్.

# ప్రజల తెలంగాణ కోసం కాంగ్రెస్‌కు ఓటు

వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. వృద్ధులకు నాలుగు వేల పింఛన్ ప్రతినెల అందిస్తామన్నారు. తెలంగాణాలో రైతు ఆత్మహత్యలను చూడటానికి మేము సిద్ధంగా లేమని, రైతులు భయంతో జీవించటం మేము ఇష్ట పడట్లేదని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు 15 వేలు, రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని భరోసా కల్పించారు. తెలంగాణ కోసం అమరులైన ప్రతిఒక్క కుటుంబానికి 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడిచారు. అలాగే యువ వికాసం కింద, విద్యా భరోసా కింద 5 లక్షల సాయం అందజేస్తామని స్పష్టం చేశారు. చేయూత కింద వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నెలకు 4 వేలు ఇస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు చికిత్స ఖర్చులు చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డనాటి నుండి దొరల తెలంగాణ పోయి ప్రజల తెలంగాణగా మారనుందన్నారు. ప్రజల వద్ద నుండి కేసీఆర్ లూటీ చేసిన ధనాన్ని కక్కించి సంక్షేమం రూపంలో ప్రజలకు చేరుస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటేనని ఆరోపించారు.కొన్ని నెలల కిందటి వరకు బీజేపీలో గాలిలో ఎగిరందని, నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ వారి గాలి తీసేసిందన్నారు.

మోడీ మరో మిత్రుడు ఓవైసీ అన్నారు. అస్సాం, గుజరాత్, మహారాష్ట్ర ఇలా ఎక్కడైనా బీజేపీతో కాంగ్రెస్ కలబడితే అక్కడ ఎంఐఎం అడ్డొస్తుందన్నారు. ఇక్కడ పోటీ కేవలం కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్యనే ఉందని, బీఆర్ఎస్‌కు వారి మిత్రులు తెరవెనుక సహకరిస్తారన్నారు. తెలంగాణలో ఖచ్చితంగా కాంగ్రెస్ సర్కార్ ఏర్పడబోతోందని, నఫ్రత్ కి బాజార్ మే మొహబ్బత్ కా దుకాన్ ఖోలెంగే అని చివరిలో నినాదం ఇచ్చారు.

# కేసీఆర్‌కు ఈసీ హెచ్చరిక నోటీసులు

తమకు ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం దీనిని సీరియస్‌గా తీసుకోవడం లేదని కానీ, భవిష్యత్‌లో తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు.

### ఇదీ జరిగింది

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై అక్టోబర్ 30న దాడి జరిగింది. ఈ ఘటనపై స్పందించిన సీఎం కేసీఆర్ అదే రోజు నిజామాబాద్ జిల్లా బాన్సువాడలోని ఎన్నికల ప్రచారంలో సభలో మాట్లాడారు.

అయితే, ఈ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీన్ని పరిశీలించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ భారత ఎన్నికల సంఘానికి రిపోర్ట్ చేశారు. దీన్ని పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయంటూ అడ్వైజరీ కమిటీకి లేఖ రాసింది. ఈ లేఖను కేసీఆర్ కు పంపాలని అడ్వైజరీ కమిటీ నిర్ణయించి, తగు ఆదేశాలిచ్చింది. దీంతో సీఎంకు సీఈవో వికాస్ రాజ్ లేఖను పంపించారు.

# హోరాహోరీ పోరు

తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలత కనిపిస్తోందని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. క్షేత్ర స్థాయిలో మౌత్ పబ్లిసిటీ బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ కు పాజిటివ్ గా కనిపిస్తోంది. కర్ణాటకలో గెలుపు తరువాత తెలంగాణ పైన ఫోకస్ చేసిన కాంగ్రెస్ అధినాయకత్వం ఏ ఒక్క అవకాశం మిస్ చేసుకోవటానికి సిద్దంగా లేదు. అంది వచ్చిన ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకుంటు బీఆర్ఎస్ ను ఆత్మరక్షణలోకి నెట్టే వ్యూహాలు అమలు చేస్తోంది. ఎన్నికల వేళ అధికారం కాంగ్రెస్ దే అనే భావన ప్రజల్లోకి తీసుకెళ్లటంలో ఇప్పటి వరకు సక్సెస్ అయినట్లే కనిపిస్తోంది. ఇదే సమయంలో సీఎం కేసీఆర్, కేటీఆర్ తమ హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ, సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రసంగానల్లో నాటి పొలిటికల్ పంచ్ లు.ప్రసంగాల్లో ఆ వేడి తగ్గినట్లు కనిపిస్తోంది.

### కాంగ్రెస్ కలిసొచ్చిందా

కాంగ్రెస్ తొలి నుంచి వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ ను ట్రాప్ చేసింది. కేసీఆర్ కు గెలుపుపైన ధీమా ఉంటే సిట్టింగ్ ఎమ్మెల్యేందరికీ సీట్లు ఇవ్వాలని ఛాలెంజ్ చేసింది. కేసీఆర్ కొందరు మినహా దాదాపు సిట్టింగ్ లకే సీట్లు కేటాయించారు. కొందరు ఎమ్మెల్యేలపైన అప్పటికే వ్యతిరేకత ఉందనే నివేదికలు ఉన్నాయి.కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన వారి పైన కొన్ని నియోజవర్గాల్లో ఉన్న ప్రభావం పరిగణలోకి తీసుకోకుండా వారికి కూడా అప్పటికే ఇచ్చిన హామీ మేరకు సీట్లు ఖరారు చేసారు. ఇప్పుడు ఆ నిర్ణయాలు కాంగ్రెస్ కు కలిసి వస్తున్నట్లు విశ్లేషకుల అంచన. అదే సమయంలో కాంగ్రెస్ గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి వెళ్లిన తరువాత వాటి కంటే కొంత మేర పెంచి బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేయటం కూడా ప్రజల్లో చర్చకు కారణమైంది.

### క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతోంది

ఇక, ఎన్నికల ముందే ఉద్యోగుల డీఏ, రైతుబంధు నిధులను పూర్తిగా విడుదల చేయటం వంటివి ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్ నాయకత్వం చేయలేకపోయింది. సరిగ్గా అదే సమయంలో కేసీఆర్ అస్వస్థతకు గురయ్యారు. షెడ్యూల్ ప్రకటనకు ముందు కీలకమైన ఆ సమయంలో కేసీఆర్ పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవటం తో గ్యాప్ వచ్చింది. ఆ సమయాన్ని కాంగ్రెస్ సద్వినియోగం చేసుకుంది.

### కాంగ్రెస్ ఏం చెప్పినా జనం విశ్వసించరు


తాము చేస్తున్న సంక్షేమం, డెవలప్ మెంట్ తమను గెలిపిస్తాయనే విశ్వాసంతో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఉన్నప్పటికి పబ్లిక్ మూడ్ కు అనుగుణంగా నిర్ణయాలను మార్చుకోవటంలో వెనుకబడి నట్లు విశ్లేషణలు ఉన్నాయి. ఎన్నికల వ్యూహాల్లో సాటి లేని నేతగా ఉన్న కేసీఆర్ కు ఇప్పుడు కాంగ్రెస్ ధీటుగా ప్రణాళికలు అమలు చేస్తోంది. దీంతో, తమ గెలుపు ఖాయం చేసేలా సీన్ ఛేంజ్ అయిందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. మరి దీంతో పోలింగ్ సమయం సమీపిస్తున్న వేళ కేసీఆర్ ఏం చేయబోతున్నారు. కాంగ్రెస్ చివరి నిమిషం వ్యూహాలు ఏంటనేది ఆసక్తిగా మారుతున్నాయి.

# అభివృద్ధి చేసే పార్టీకే అధికారం ఇవ్వండి :రాగిడి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** అభివృద్ధి చేసే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని పార్టీని ఆదరించి అధికారం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీ, దేవేందర్ నగర్,లో ఎన్నికల ప్రచార%శీ% లో భాగంగా పాదయాత్ర నిర్వహించారు, ఈ పాదయాత్రలో ఆకుల మహేందర్,అరటికాయలు భాస్కర్, సిహెచ్ రాములు, సంతోష్ రెడ్డి, నాగేశ్వరరావు, బొడ్డు రవీందర్, నరేష్, జాను, మనోహర్ రెడ్డి,చెన్న రావు, రత్నాకర్ రెడ్డి,కన్నయ్యా, నరసింహ, రాజు, పాల్గొని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు కరపత్రాలను అందజేసి, నవంబర్ 30 వ తారీఖున ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకోవాలని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, తెలంగాణ హైకోర్టు ఏజీపీ గౌతమ్ కుమార్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ టియస్ ఐఆర్డి, జాతీయ మానవ హక్కుల కమిటీ గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు కేశమౌని యాదయ్య గౌడ్ కనిష్ట పుత్రుడు శశికాంత్ గౌడ్- అనూష వివాహ మహోత్సవ విందు కార్యక్రమానికి విచ్చేసి నూతన వధూవరులను తెలంగాణ హైకోర్టు ఏజీపీ గౌతమ్ కుమార్ తో కలిసి ఆశీర్వదించిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య. ఈ సందర్భంగా ఎన్ హెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ శతమానం భవతి అని దీవించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు, స్ఫూర్తి సేవా ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వల్లెం భరత్ రాజ్, ప్రధాన కార్యదర్శి నాగ సాయి సంపత్, గ్రేటర్ ఉపాధ్యక్షులు మురళీ మనోహర్,శ్రీనివాసరావు,పెద్దపెల్లి జిల్లా నాయకులు కొత్త కమలాకర్, ములుగు జిల్లా నాయకులు వేల్పుల కృష్ణ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం చెయ్యాలన్న బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ వ్యాప్తంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హబ్సిగూడ డివిజన్ లోని వెంకట్ రెడ్డి నగర్, రాంరెడ్డి నగర్, నవరంగూడ, కాలనీల నుండి, బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో 50మంది మహిళలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో మహిళలు రాణించేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.సౌభాగ్యలక్ష్మి పథకాన్ని మేనిఫెస్టోలో చేర్చి, మహిళలకు పెద్దపీట వేసిన కేసీఆర్ నిర్ణయానికి తెలంగాణ వ్యాప్తంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో పనిచేయ్యాలనే ధృఢ సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారన్నారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన ఎట్లుండే, పదేండ్ల బీఆర్ఎస్ పాలన ఎట్లుందని ఆలోచించి ఓటేసి, అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు.అందరూ రాష్ట్రాలకు సిఎంలు అయితే, మనకు రాష్ట్రమే తీసుకొచ్చిన కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం చేయ్యాలన్నారు.మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ సందర్భంగా అడుగడుగున మంగళహారతులతో మహిళలు బండారి లక్ష్మారెడ్డికి జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చేరికల కార్యక్రమంలో కౌసల్య, భూలక్ష్మి, రమ, సుమలత, సునీత, రాణి, లావణ్య, మౌనిక, సందీప, పద్మ, అరుణ, సోని, నిర్మల, అశ్విని, శ్రావణి, మాధవి, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ రాజు, శ్రీనివాస్, చిన్న, ఏకాంతరావు, నాగుల శ్రీనివాస్, ఆవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, అక్బర్, కైసర్, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కాలనీవాసులు, మహిళలు, యువకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# కాంతారాకు మూవీకి ప్రీక్వెల్

## సన్నాహాలు మొదలు పెట్టామని ప్రకటన

'కాంతార'చిన్న సినిమాగా మొదలై ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై సంచలనం సృష్టించింది. 2022లో విడుదలైన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. రిషబ్ శెట్టి దర్శకత్వంలో హోంబలే బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కింది. సినిమాకు కథ ఓ ఎత్తు అయితే.. ఈ చిత్రాన్ని మరోస్థాయికి తీసుకెళ్లింది వరాహ రూపం పాట. ఈ పాట విని గూస్ బంప్స్ రాని ప్రేక్షకుడు ఉండడు అంటే అతిశయోక్తి కాదు. రిజనల్ సినిమాగా మొదలైన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో అలరించింది. ఇప్పుడు ఈ చిత్రానికి కొనసాగింపు కోసం ఎదురుచూస్తున్నారు ప్రేక్షకులు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. 'కాంతారా 2'.. సీక్వెల్ కాదు ప్రీక్వెల్. 'కాంతార' చిత్రాన్ని ఇప్పటికే మీరు చూసేశారు. కాంతార చాప్టర్- 1 (ద లెజెండ్) త్వరలో రాబోతుంది' అంటూ షాక్ ఇచ్చారు దర్శకుడు రిషబ్ శెట్టి. ఈ ప్రీక్వెల్ గురించి మేకర్స్ అధికారిక ప్రకటన ఇచ్చారు. రెండేళ్ల ఫ్యాన్స వెయిటింగ్‌కు ఎండ్ కార్డ్ వేశారు. 'ప్రతి క్షణంలో దైవిక స్పర్శను అనుభవిస్తూ చరిత్రలో మర్మమైన సత్యాన్ని కనుగొనండి. మునుపెన్నడూ చూడని అద్భుతాన్ని చూసేందుకు సిద్ధంకండి. ఇది కాంతి మాత్రమే కాదు. ఇది దర్శనం' అంటూ హోంబలే నిర్మాణ సంస్థ, రిషబ్‌శెట్టి ట్వీట్ చేశారు. ఈ నెల 27న మధ్యాహ్నం 12:25 నిమిషాలకు ఫస్ట్ లుక్ రిలీజ్ కానుందని చెప్పారు. 'కాంతార'లో మొదటి 20 నిమిషాలకి ముందు జరిగిన కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. అయితే కాంతార సినిమాకి ప్రధాన బలం 'భూత కోల', ఈ భూతకోలాలను ఎలా చేస్తారు? ఎక్కడ చేస్తారు లాంటి విషయాలను కాంతారా చిత్రంలో చూపించేశారు కాబట్టి ప్రీక్వెల్‌లో రిషబ్ శెట్టి కొత్తగా ఏం చూపిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.

# జ్ఞానవేల్‌తో రజనీ తదుపరి చిత్రం

## - ప్రత్యేక రోల్‌లో అమితాబ్



సూపర్ స్టార్ రజినికాంత్ ప్రస్తుతం 170వ సినిమా జ్ఞానవెల్ డైరెక్షన్ లో చెస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో బిగ్ బీ అమితాబ్ బచ్చన్ కూడా నటిస్తున్నారు. రజిని అమితాబ్ ఇద్దరు కలిసి చేస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాలో సస్పెండ్ అయిన పోలీస్ ఆఫీసర్ గా రజిని కనిపిస్తారని తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ టీజర్ సూపర్ స్టార్ బర్త్ డే కానుకగా డిసెంబర్ 12న రిలీజ్ చేస్తారని తెలుస్తుంది. ఈ సినిమా తర్వాత రజిని 171వ సినిమా లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో ఉంటుందని తెలిసిందే.

ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసిన ఈ సినిమా త్వరలో అనౌన్స్ మెంట్ రాబోతుందని తెలుస్తుంది. సూపర్ స్టార్ బర్త్ డే రోజే ఈ సినిమా ముహూర్తం పెడతారని టాక్. రజినితో కూడా లోకేష్ ఒక గ్యాంగ్ స్టర్ కథతో వస్తున్నారని తెలుస్తుంది. ఆల్రెడీ లోకేష్ కనకరాజ్ సినిమాలకు ఆడియన్స్ లో ఒక క్రేజ్ ఉంది. ఖైదీ, మాస్టర్, విక్రం, లియో ఇలా వరుస సినిమాలతో ఆడియన్స్ ని అలరిస్తున్న లోకేష్ రజిని సినిమాతో మరోసారి రచ్చ చేసేందుకు రెడీ అవుతున్నాడు. లోకేష్ కనకరాజ్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఈ సినిమా ఉంటుందని చెబుతున్నారు. లోకేష్ కనకరాజ్ రజిని కాంబో సినిమాతో 1000 కోట్ల మార్క్ రీచ్ అవ్వాలని చూస్తున్నారు. రజిని 170వ సినిమా పూర్తి కాగానే 171వ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది. సినిమాలో రజిని లుక్, క్యారెక్టరైజేషన్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటాయని అంటున్నారు. రజిని బర్త్ డే కానుకగా 170వ సినిమా టీజర్ తో పాటుగా లోకేష్ సినిమా అనౌన్స్ మెంట్ కూడా సూపర్ స్టార్ ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని చెప్పొచ్చు. రీసెంట్ గా జైలర్ తో తిరిగి సూపర్ ఫాంలోకి వచ్చిన రజిని రాబోయే సినిమాలతో పెద్ద టార్గెట్ నే పెట్టుకున్నాడని తెలుస్తుంది. కొన్నాళ్లుగా రజిని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సరైన ఫలితాలు అందించడంలేదు. జైలర్ సినిమాతో సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఆకలి తీర్చేసింది. రాబోతున్న రెండు సినిమాలు కూడా జైలర్ హిట్ మేనియా కొనసాగిస్తాయని ఫ్యాన్స్ నమ్ముతున్నారు.

## బిడ్డకు తండ్రెవరో చెప్పని

# ఇలియానా

పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనిచ్చి ఇలియానా ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అమీజాక్సన్ తర్వాత ఆ రికార్డు తనకే సొంతమని ప్రూవ్ చేసింది. అమీజాక్సన్ విదేశీ నటి కాబట్టి అక్కడ కల్చర్ ప్రకారం అలా చేసిందని సర్దుకున్నారు. కానీ ఇండియాలో పుట్టిన ఇలియానికి ఇలాంటి ఐడియాలో ఎలా వస్తాయంటూ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. బిడ్డకు తండ్రి ఎవరో చెప్పమని ప్రశ్నించినా ఇన్నాళ్లు దానికి సమాధానం చెప్పకుండా స్కిప్ కొట్టింది. కేవలం బిడ్డ ఫోటోని మాత్రమే చూసి సంబర పండండి..భర్త వివరాలు ఎందుకంటూ మౌనం వహించింది. కానీ ఇంతకాలం మౌనంగా ఉన్నా ఇప్పుడు ఓపెన్ కాక తప్పలేదు. సోషల్ మీడియాలో అభిమానులతో ఇంటరాక్ట్ అయిన అమ్మడు భర్త ఎవరో చెప్పేసింది. గతంలో 'డేట్ నైట్' అంటూ ఓ వ్యక్తితో ఉన్న ఫోటోలు షేర్ చేసిన సంగతి తెలిసిందే. కానీ అతనే నా భర్త అని చెప్పలేదు. దీంతో అతను ఎవరు? ఇలియానా పక్కన ఎందుకంత క్లోజ్ గా ఉన్నాడు? అని కొత్త సందేహం మొదలైంది. ఇతను స్నేహితుడా? భర్త అని రకరకాల సందేహాలు తెరపైకి వచ్చాయి. తాజాగా వాటన్నింటకి తెర దించుతూ అతనే నాభర్త అని ప్రకటించింది. మీ సింగిల్ పేరెంటింగ్ ఎలా ఉంది? అంటే నేను సింగిల్ కాదు.. నా కుమారుడు తండ్రి ఇతడే అని చెప్పింది. కానీ అతడి వివరాలు మాత్రం ఇంకా గోప్యంగానే ఉంచింది. ఒబెనీ ఖీ।జీట - సూపర్ స్టార్ బర్త్ డే.. బిగ్ అనౌన్స్ మెంట్..! అతని పేరు ఏంటి? ఏం చేస్తాడు? విదేశీయుడా? స్వదేశీయుడా? అని ఇలా కొత్త కన్ ఫ్యూజన్ లో పడేసింది. ఆ సంగతి ఎలా ఉన్నా! బిడ్డకి తండ్రి అతనని చెప్పి విమర్శల నుంచి అయితే తప్పించు కోగల్గింది. త్వరలోనే మళ్లీ సినిమాలతో బిజీ అవుతానని..తెలపింది.



# కొంచెం ఓపిక పట్టండి..

కేజీఎఫ్' సిరీస్ చిత్రాలతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న శాండల్‌వుడ్ హీరో యశ్ నటించిన 'కేజీఎఫ్2' విడుదలై ఏడాదిన్నర కావస్తున్నా.. ఇప్పటి వరకూ తదుపరి చిత్రం గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. దాంతో అభిమానులు కాస్త నిరాశ చెందుతున్నారు. కొందరైతే కేజీఎఫ్ భారీ విజయం సాధించడంతో యశ్ రిలాక్స్ మోడ్‌లో ఉన్నారంటూ కామెంట్లు చేస్తున్నారు. తాజాగా ఓ వేడుకలో పాల్గొన్న యశ్ మాట్లాడుతూ తదుపరి చిత్రం గురించి గుడ్ న్యూస్ చెప్పారు. యశ్ మాట్లాడుతూ 'నేనేం విశ్రాంతి తీసుకోవడం లేదు. నా ఫ్యాన్స్‌కు సగం కుక్ చేసిన ఫుడ్ పెట్టడం ఇష్టం లేదు. నన్ను అభిమానించే ప్రతి ఒక్కరికీ రుచికరమైన భోజనం రూపంలో అందరూ గర్వపడేలా సినిమా తీస్తా. కాస్త ఓపిక పట్టండి' అని అన్నారు. మంచి సినిమాతో వస్తానని మాటిచ్చినా.. అభిమానులు మాత్రం ఇంకా నిరాశ నుంచి బయటకు రాలేదు. యశ మాత్రం తదుపరి చిత్ర కథ. పాత్ర తీరు తెన్నుల గురించి చాలా కష్టపడుతున్నారు. కేజీఎఫ్ లాంటి చిత్రం తర్వాత వచ్చేది అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండాలని ఆయన తపన పడుతున్నారు. ఆ దిశగానే కథల ఎంపికలో ఆచితూచి అడుగేస్తున్నారు. అయితే తాజాగా యశ తాజా చిత్రం గురించి ఓ వార్త వైరల్ అయిన సంగతి తెలిసిందే! మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో ఆయన చర్చలు జరిపారని వీళ్లిద్దరి కాంబినేషన్‌లో ఒక సినిమా రానుందని వార్తలు వచ్చాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అలాగే బాలీవుడ్‌లో రూపొందనున్న రామాయణం సినిమాలోనూ యశ్ రావణుడిగా కనిపించనున్నాడని టాక్ వినిపిస్తోంది.

## గోదావరి జిల్లా వాసిగా

# చిరు సినిమా

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ మూవీని వశిష్ట మల్లిడి సిద్ధం చేస్తున్నారు. బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వశిష్ట నుంచి వస్తోన్న సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక ఈ చిత్రానికి కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. స్టార్ టెక్నిషియన్స్ వర్క్ చేస్తున్నారు. మెగాస్టార్ కి జోడీగా లీడ్ హీరోయిన్ కోసం వేట సాగుతోంది.




ఇక మూవీలో సునీల్ ఓ కీలక పాత్రలో కనిపిస్తాడని టాక్ వినిపిస్తోంది. అది పాత్ర కంప్లీట్ హ్యూమరిక్ టచ్ తో ఉంటుందంట. ఇక ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి మొదటి సారి గోదావరి జిల్లావాడిగా కనిపించబోతున్నారంట. ఇప్పటి వరకు ఆయన చేసిన సినిమాలలో గోదావరి బ్యాక్ డ్రాప్ లో వచ్చినవి చాలా తక్కువ. విశ్వంభర మూవీ మాత్రం గోదావరి బ్యాక్ డ్రాప్ లో ఉంటుందంట. అలాగే మెగాస్టార్ పాత్ర పేరు సినిమాలో దొరబాబు అని టాక్ వినిపిస్తోంది. అలాగే సునీల్ రోల్ కూడా గోదావరి స్టైల్ లోనే ఉంటుందంట. వీరిద్దరి కాంబోలో వచ్చే కామెడీ సినిమాలో హైలైట్ గా నిలుస్తుందనే మాట వినిపిస్తోంది. జగదీక వీరుడు అతిలోక సుందరి తరహాలో ఈ సినిమా కాన్సెప్ట్ ఉంటుందంట. అయితే పంచభూతాలు అనేవి ఈ చిత్రంలో కీలక ఎలిమెంట్స్ గా ఉంటాయని టాక్. మెగాస్టార్ సెకండ్ ఇన్నింగ్ లో కంప్లీట్ డిఫరెంట్ లైన్ లో చేస్తోన్న సినిమా ఇదే కావడంతో విశ్వంభర మీద ఎక్స్ పెక్టేషన్స్ హై ఎండ్ లోనే ఉన్నాయి. వశిష్ట మల్లిడి మీద కూడా చాలా పెద్ద బాధ్యతలు ఉన్నాయి.

కళ్యాణ్ రామ్ ని అయితే బింబిసార సినిమా సమయంలో వశిష్ట భాగానే హ్యాండిల్ చేశారు. అయితే మెగాస్టార్ చిరంజీవిని అతను ఏ మేరకు హ్యాండిల్ చేసి తాను అనుకున్న కాన్సెప్ట్ ని అనుకున్న స్థాయిలో సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మైనంపల్లిపై కాంగ్రెస్ నాయకులు గుస్సా.?

## - డివిజన్లలో కానరాని కాంగ్రెస్ ప్రచార హెూరు
## - కాలనీల బాట పట్టిన మైనంపల్లి - కాలనీ ఫార్ములా పాస్ ఆర్ ఫైయిల్.?

**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గంలో రోజు రోజుకు కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతొందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2009లో ఏర్పడిన మల్కాజిగిరి నియోజకవర్గం లో మొదటిసారి కాంగ్రెస్ 56,629 ఓట్లతో గెలుపొందింది , తరువాత 2014 2018 లో మూడో స్థానానికి కాంగ్రెస్ ఓటు బ్యాంక్ పడిపోయింది. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు కొడుకు మైనంపల్లి రోహిత్ కి బిఆర్ఎస్ మెదక్ టికెట్ కేటాయించలేదని కాంగ్రెస్ లో చేరారు దీంతో మల్కాజిగిరి నియోజకవర్గంలోని కాంగ్రెస్ క్యాడర్ దిక్కుతోచని పరిస్థితులలో చేరింది. అప్పటివరకు టిఆర్ఎస్ లో ఉన్న మైనంపల్లి హనుమంతరావుని వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మైనంపల్లి కాంగ్రెస్ చేరికతో ఒకసారిగా ఉలిక్కిపడ్డారు, అప్పటికే తానే మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్నానని ప్రచారం చేసుకున్న నందికంటి శ్రీధర్ కాంగ్రెస్ ని వీడి బిఆర్ఎస్ లో చేరడంతో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ క్యాడర్ రెండుగా చీలిపోయింది. ఒక వర్గం నందిగంటి శ్రీధర్ తో పాటు రాజీనామా చేయగా మరికొందరు కాంగ్రెస్ లోనే ఉండిపోయారు అప్పటివరకు నందిగంటి శ్రీధర్ కి టికెట్ రాలేదని భుజాలు తడుపుకున్న నాయకులు హఠాత్తుగా జై మైనంపల్లి అనడంతో ప్రజలలో కాంగ్రెస్ పార్టీపై ఒక రకమైన వ్యతిరేక అభిప్రాయం ఏర్పడింది. మైనంపల్లి వెంట ఉంటే లబ్ధిపడొచ్చు అని అనుకుని కాంగ్రెస్ లో ఉండిపోయిన కొందరు నాయకులకు ఇప్పటివరకు మైనంపల్లి మొండి చెయ్యి చూపడంతో అదే నాయకులు ప్రస్తుతానికి మైనంపల్లి పై గుర్రు గా ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే కార్యకర్తలు లేక అంతంత మాత్రమే సాగుతున్న ప్రచారానికి ఈ అలక తోడవడంతో మల్కాజిగిరిలో కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. దీన్ని గమనించిన మైనంపల్లి హనుమంతరావు కాలనీ వాసులతోనే ప్రచారాలు చేపించే దిశగా అడుగులు వేశారు. తనకున్న పరిచయాలతో కాలనీ అసోసియేషన్ సభ్యులను కొందరు తన వైపు తిప్పుకుని వాళ్లతోనే కాలనీలో ప్రచారాలు సాగించడం మీటింగ్లు ఏర్పాటు చేయడం చేస్తున్నారు. ఇదంతా బానే ఉంది కానీ ఇంతకు కాలనీ సభ్యులు చెప్పినంత మాత్రాన ప్రజలు ఓట్లు వేస్తారా.? అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో వాడి వేడిగా సాగుతోంది దీన్నే మైనంపల్లి హనుమంతరావు సైలెంట్ ఓటింగ్ అనే పేరు చెబుతున్నారు. నిజానికి ఇది సైలెంట్ ఓటింగ్ కాదు కాలనీలోని కొందరు అసోసియేషన్ సభ్యులు తనకు ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు తనకు ఓట్లు వేస్తారని అనుకోవడం కల ఇప్పటికే మైనంపల్లి హనుమంతరావు పై అటు మెయిన్ స్ట్రీ మీడియాలో ఇటు సోషల్ మీడియాలో ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు, మైనంపల్లి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకపోవడమే కాకుండా ప్రశ్నిస్తే వారిపై మండిపడటం, బెదిరించడం ఏంటని కొందరు సామాజిక మాధ్యమాలలో ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా మల్కాజిగిరిలో రానున్న రోజుల్లో పరిస్థితులు కాంగ్రెస్ కి మరింత విపరీతంగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్పకనే



చెబుతున్నారు. మరి ప్రజల మనసులో ఏ నాయకుడు ఉన్నాడో వేచి చూడాలి.

# బీజేపీ,బీఆర్ఎస్‌లు తోడు దొంగలే కోట నీలిమ

## - అహంకార, అవినీతి పాలనకు చెక్ పెట్టాలి కోట నీలిమ - రౌడీంజానికి,గూండాంజానికి - ఓటుతో చెక్ పెట్టాలి

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** మోడీ,కేసీఆర్ ఇద్దరు ఒకటే తోడుదొంగలే ఒకరు కొట్టినట్టు చేస్తే మరొకరు ఏడ్చినట్టు నటిస్తున్నారని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు.సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పెట్ డివిజన్లో నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఢిల్లీ లిక్కర్ కేసులో చాలామందిని అరెస్ట్ చేసిన ఈడి తెలంగాణకు చెందిన వారిని ఎందుకు అరెస్టు చేయలేదో ప్రజలు గమనించాలని కోరారు.ప్రధాని మోడీ ఆదాని లాంటి బడా వ్యాపారులకే మేలు చేస్తున్నాడు తప్ప నిరుద్యోగులను పేదవారిని పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.మరోవైపు హైదరాబాద్ కు వచ్చిన ప్రతిసారి కేసిఆర్ అవినీతిపరుడని చెప్పే మోడీ,అమిత్ షా, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ? ఆలోచన చేయాలని, బిజెపి కక్ష సాధింపు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు.బిజెపి,బీఆర్ఎస్,ఎంఐఎం మూడింటి ప్రేమ బంధంపెనవేసుకుందని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రధాని విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని ఇండియాకు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని పెడబొబ్బలు పెట్టారు, కానీ ఇంతవరకు చేయలేదని ఏద్దేవా చేశారు.



### కాంగ్రెస్ హామీలను బీఆర్ఎస్ కాఫీ..

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను టిఆర్ఎస్ కాఫీ కొట్టిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని పేదల బతుకులు మారాలి,పిల్లలకు మంచి విద్య అవసరమని అందుకోసం కాంగ్రెస్ నిబద్ధతతో పని చేస్తుందన్నారు,మండలానికి ఒక ఇంగ్లీష్ పాఠశాలను ఏర్పాటు చేస్తాం,మొదటి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.ఫామ్ హౌస్ సీఎంను ఓటుతో ఇంటికి సాగనంపండి ఓటర్లకు సూచించారు.ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో సనత్ నగర్ నియోజకవర్గంలో డాక్టర్ "కోట నీలిమ"ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ..తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.దళిత బహుజన, గిరిజన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే దళితుల సమస్యలు పరిష్కరిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అహంకారంతో కూడిన అవినీతి పాలనకు ఫులిస్టాప్ పలకాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే గజ్వేల్ నుంచి కేసీఆర్ పరార్

## - గజ్వేల్ ప్రచారంలో ఈటెల రాజేందర్ విమర్శలు

**సిద్దిపేట (ప్రశ్న న్యూస్) :** హుజూరాబాద్‌కు నువ్వు రాకపోతే నీ దగ్గరకే నేనోస్త అని గజ్వేల్‌కు వచ్చిన.. నేను వచ్చాక నువ్వు కామారెడ్డి పారిపోయావు‘ అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈటెల రాజేంర్ వ్యాఖ్యలు చేశారు. ఓటమి భయంతో గజ్వేల్ వదిలి కామారెడ్డిలో పోటీకి దిగారని అన్నారు. ఇక్కడి ప్రజలకు ఏనాడూ అందుబాటులో లేకపోవడంతో ఓడిస్తారన్న భయం పట్టుకుందని, అందుకే కామారెడ్డిలో పోటీకి దిగారని అన్నారు. జిల్లాలోని ములుగు మండలంలోని కొత్తూరుతో పాటు పలు గ్రామాల్లో బీజేపీ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో గజ్వేల్ బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ సభకు ప్రజలు రాకుండా ఉండేందుకు కేసీఆర్ దావత్లు చేస్తున్నారన్నారు. ఈటెల పేదోళ్ల వైపు, ధర్మం వైపు ఉంటాడని... ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ అన్యాయానికి వ్యతిరేకంగా పిడికిలి ఎత్తుతాడని స్పష్టం చేశారు. బీజేపీకి అధికారం ఇస్తే కేసీఆర్ కాదు.. కేసీఆర్ జేజెమ్మతో కొట్లడుతా అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 30 వేల మంది కేసీఆర్ బాధితులు ఉన్నారన్నారు. కేసీఆర్‌కు ప్రజల మీద నమ్మకం లేక బ్రోకర్లకు డబ్బులు ఇచ్చి ప్రజలకు దావతులు, డబ్బులు ఇచ్చి మోసం చేయాలని చూస్తున్నారని ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడిస్తేనే తెలంగాణ బాగుపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు ఎకరానికి 24 వేల రూపాయలు సాయం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ చేస్తున్న సాయం పది వేలు మాత్రమేనన్నారు. రైతు పక్షపాతి ఎవరో గుర్తుంచుకుని ఓటు వేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వేస్తే వరికి కనీస మద్ధతు ధర 3,100 రూపాయలు చేస్తామన్నారు. మహిళలకు ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులది భూ కబ్జాల చరిత్ర అన్నారు. ఎన్నికలైపోగానే ఇద్దరూ ఒక్కటై కేసులు సెటిల్ చేసుకుంటారన్నారు. పేదల పక్షాలన పోరాటం చేస్తే తనపై కుట్ర పూరితంగా కేసులు పెట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్లు ఇస్తామని డబ్బులు తీసుకుని మోసం చేశారన్నారు. నేను ఆస్తులు సంపాదించినట్లు రుజువు చేస్తే అవన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరానికి ఆరు వేలు బ్యాంకులో జమ చేస్తుందన్నారు. చేనేత బంధు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భూకబ్జాల సంగతి తేల్చుతానన్నారు. తెలంగాణ ఉద్యమంలో



సీఎం కేసీఆర్‌కు కుడి భుజంలా ఉంటూ 2004 నుంచి 2018 వరకు టీఆర్ఎస్ తరపున అప్రతిహతంగా గెలుస్తూ వచ్చిన ఈటల రాజేందర్.. ప్రస్తుతం గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్‌పైనే బరిలోకి దిగారు. టీఆర్ఎస్‌లో తిరుగులేని నేతగా ఎదుగుతూ వచ్చిన ఈటల రాజేందర్‌ను పొమ్మనలేక పొగపెట్టి పంపించగా.. ఆయన బీజేపీలో చేరి 2022 ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీకి చుక్కలు చూపించి, విజయం సాధించారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో నేరుగా సీఎం కేసీఆర్‌కు ప్రధాన ప్రత్యర్థిగా మారారు.

# తెలంగాణలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## - డిసెంబర్ 9న ప్రమాణం ఖాయం
## - కర్నాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతున్నదని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఇక్కడ నూటికి నూరు పాళ్లు ప్రభుత్వం తమదేనని అన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాణస్వీకారం ఉంటుందని అన్నారు. హైదరాబాద్, బెంగుళూరు దేశానికి కవలపిల్లలు అని శివకుమార్ అన్నారు. కర్ణాటకలో పాలన సెక్రటేరియట్ నుంచి నడుస్తోందని.. తెలంగాణలో మాత్రం పాలన ఫామ్ హౌజ్ నుంచి నడుస్తోందన్నారు. ఎమ్మెల్యేలను కొనడంలో కేసీఆర్ ఎక్స్‌పర్ట్ అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎమ్మెల్యేలను కొనడంలో కేసీఆర్ సక్సెస్ అయ్యారన్నారు. వేరే పార్టీలు ఎమోషన్స్‌తో పాలిటిక్స్ చేస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రజల జీవితాలను దృష్టిలో పెట్టుకొని రాజకీయాలు చేస్తాయన్నారు. తెలంగాణ విషయంలో కర్ణాటక హృదయంతో ఆలోచిస్తోందని డీకే శివకుమార్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ వస్తే.. ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అన్నారు. చంద్రబాబు, వైఎస్సార్ హైదరాబాద్ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లకి రిక్వెస్ట్... కర్ణాటక విషయాలు తెలుసు కోండి. అరగంటలో కర్ణాటక వచ్చి అక్కడ అమలవుతున్న పథకాల గురించి తెలుసుకోవచ్చున్నారు. కర్ణాటక ప్రజలకు 5 గ్యారెంటీలు అమలు అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నేషనల్ పార్టీ. మా పార్టీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ఉంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో అవసరం ఉంటుంది. రాష్ట్ర ప్రజలకు అనుగుణంగా పథకాలు ఉంటాయి. రాష్ట్రం ఇస్తే పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని మాట తప్పారు. కర్ణాటక రైతులకు మేం ఉచిత కరెంట్ ఇవ్వడం ప్రారంభించాం. తెలంగాణతో పోల్చితే.. కర్ణాటక పెద్ద రాష్ట్రం. కరెంట్ విషయంలో తెలంగాణ కంటే మేం మెరుగ్గా ఉన్నాం. కేసీఆర్ ఒక అబద్ధాల కోరు అని డీకే శివకుమార్ పేర్కొన్నారు.

# బీసీలు సీఎం కావాలి

## - బీసీలకు రాజ్యాధికారం ఇస్తున్నందుకే బీజేపీకి మద్దతు
## - రాష్టంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి
## - కేంద్రంలో బీజేపీ సర్కార్ రావాలి
## - నాకు తెలంగాణ పునర్జన్మనిచ్చింది
## - తాండూర్ రోడ్ షోలో పవన్ కల్యాణ్



**తాండూర్ (ప్రశ్న న్యూస్):** వికారాబాద్ జిల్లా తాండూర్ లో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి నేమురు శంకర్ గౌడ్ తరపున ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇంద్రచౌక్ లోని రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జనసేన బీజేపీకి మద్దతు ఇవ్వడానికి ముఖ్య కారణం%"% బీసీలకు రాజ్యాధికారం ఇస్తున్నందున అని అన్నారు. బీసీలు సీఎం కావాలని తెలిపారు. బీసీల నాయకత్వం ఉన్న తెలంగాణ రావాలని పవన్ కోరారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ఆయన తెలిపారు. మరోవైపు.. అన్యాయం జరిగుతే తిరగబడతామని పవన్ కల్యాణ్ అన్నారు. 2004 నుంచి నేమోరీ శంకర్ గౌడ్ మీ ఎమ్మెల్యే అభ్యర్థి నాతో పోరాటంలో పాల్గొన్నారని అక్కడి ప్రజలనుద్దేశించి తెలిపారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ రావాలని కోరారు. నాకు జన్మనిచ్చింది ఆంధ్రా అయినా.. పునర్జన్మనిచ్చింది తెలంగాణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రుణపడి ఉంటానని పవన్ తెలిపారు. ఇదిలా ఉంటే.. ఇటీవలే మరణించిన గద్దర్ అన్న మరణం తనను చాలా బాధించిందని చెప్పారు. ఇదిలా ఉంటే.. శ్రీశైలంలో యురేనియం తవ్వకాలపై ఉద్యమం చేసామని అప్పటి రోజులను పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. ఇదిలా ఉంటే.. పవన్ కల్యాణ్ నాగర్ కర్నూలు ప్రయాణం రద్దు చేసుకున్నారు. తాండూర్ సభ వేదిక నుంచి పవన్ కల్యాణ్ ప్రకటన చేశారు. నాగర్ కర్నూల్ అభ్యర్థి లక్ష్మణ్ గౌడ్ గెలిపించాలని పిలుపునిచ్చారు. తాండూర్ ప్రజలకు సమస్య వస్తే.. ఆ సమస్యపై రోడ్డుపైకి వచ్చి పోరాటం చేద్దామని పవన్ కల్యాణ్ అన్నారు.

# కేసీఆర్‌లాంటి అహంకార సీఎం చరిత్రలో లేరు

## - వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కేసీఆర్ అంతటి అహంకార ముఖ్యమంత్రి చరిత్రలో ఎవ్వరూ లేరని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆమె ట్విటర్ వేదికగా కేటీఆర్, కేసీఆర్‌లపై ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేస్తూ.. ‘సీఎంను ప్రజలు కలవాల్సిన అవసరం ఏముందంటున్న కేటీఆర్ గారు.. అసలు మీకు జనం ఓటు వేయాల్సిన అవసరం ఏముంది? ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు సేవ చేయడానికా లేక గడీల్లో భోగాలు అనుభవించడానికా? నాడు మహానేత వైయస్ఆర్ గారు రచ్చ బండలో ప్రజల ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించి ప్రజా ప్రభుత్వానికి చిరునామాగా నిలిస్తే.. క్యాంప్ ఆఫీస్‌లోనే ప్రజా దర్బార్ పెట్టి ప్రతి సమస్యను వింటే.. నేడు కేసీఆర్ చేస్తున్నది నియంత పాలన. ఓట్లేసిన పాపానికి జనాలకు కష్టాలు..దొరకు ఫామ్ హౌజ్ వైభోగాలు.అధికార మత్తులో మీకు ప్రజా సమస్యలు కనిపిస్తలే.. ఇండ్లు లేక పేదలు రోడ్డెక్కి ధర్నాలు చేస్తే మీకు కళ్లు కనపడతలే. ధరణి సమస్యలపై రైతుల గోడు వినిపించదు.. ఉద్యోగాలు కావాలని మొత్తుకుంటున్న నిరుద్యోగుల ఆకలి కేకలు మీ చెవిన పట్టవు.. సర్కారు బడిలో సౌలతులు లేక పేద బిడ్డలు పడుతున్న బాధలు మీకు కానరావు.. రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని సమస్యల సుడిగుండంలో ముంచారు. మీ పాలనలో ప్రజలకు మిగిలింది కష్టాలు, కన్నీళ్లే.. ముమ్మాటికి మీరు తెలంగాణ ద్రోహులే’ అని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588